
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
20
బుధవారం 3 జనవరి 2018



'ఎస్టీవో'కు తాళం

- ఏడాదవుతున్నా అద్దె చెల్లించడం లేదు
- అందుకే కార్యాలయానికి తాళం వేశాను
- ఇంటి యజమాని జాఫర్
- గంట పాటు బయటే నిరీక్షించిన సిబ్బంది
- సబ్ ట్రెజరర్ హామీతో తాళం తీసిన ఓనర్

4లో



సబ్ ట్రెజరీ కార్యాలయానికి తాళం వేస్తున్న భవన యజమాని జాఫర్

కలెక్టర్ బదిలీ



డిప్యూటీ స్పీకర్‌తో విభేదాలే కారణం?

- జిల్లా ఆవిర్భావం నుంచి ఎడమొహం.. పెడమొహం
- ఓడీఎఫ్, విద్య, వైద్యంపై తనదైన మార్క్ చూపిన భారతి హోళికేరి
- మిగిలిన శాఖలపై దృష్టి అంతంతమాత్రమే
- జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా నియామకం
- ఇన్‌చార్జిగా సంగారెడ్డి కలెక్టర్ మానిక్కరాజ్‌కు బాధ్యతలు



కలెక్టర్ బదిలీ ఊహాగానాలకు తెరపడింది. కొత్త జిల్లాకు తొలి కలెక్టర్‌గా వచ్చిన భారతి హోళికేరిని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి కలెక్టర్ భారతి హోళికేరికి పలు అంశాల్లో విభేదాలే బదిలీకి కారణమనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే! కలెక్టర్‌గా భారతి జిల్లాలో తన మార్కు పాలనను చూపారు. పారిశుధ్యం, విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. కౌడిపల్లి మండలంలోని భజరంపేటలో ఇంటింటికీ మరుగుదొడ్డి, ఇంకుడు గుంతల నిర్మాణంతో స్వచ్ఛతా అవార్డును కూడా కలెక్టర్ అందుకున్నారు. అంతేకాకుండా బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా చేయడంలోనూ ఆమె కీలకపాత్ర పోషించారు.

5



మెదక్ మున్సిపాలిటీ యాప్

స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెదక్ బల్దియా నం. 1

- తెలంగాణలో మొదటి స్థానం
- జాతీయస్థాయిలో ఆరో స్థానం
- స్వచ్ఛ మెదక్, సిటిజన్ బడ్డీ యాప్‌ల వినియోగంతో ఈ గుర్తింపు

4లో

సాక్షర భారత్‌కు మంగళం?

సాక్షర భారత్... వయోజనులను విద్యావంతులుగా మార్చే పథకం. దీన్ని 2009లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. 2012 నాటికి దేశంలో వయోజనులను అక్షరాస్యులుగా మార్చాలని నిర్ణయించింది. అయితే 2012 నుంచి ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పొడిగిస్తూనే ఉంది. ఈ క్రమంలో డిసెంబరుతో గడువు ముగిసింది. మళ్లీ పొడిగింపు ఆదేశాలు కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అందలేదు. దీంతో దాదాపు సాక్షర భారత్ పథకం ముగిసిపోయినట్టేనని అధికారులు పేర్కొంటున్నారు.

- డిసెంబరులోనే ముగిసిన పథకం గడువు
- 2012 నుంచి పొడిగిస్తున్న కేంద్రం
- ఈసారి అందని పొడిగింపు ఆదేశాలు

5



సాక్షర భారత్ కేంద్రంలో చదువుకుంటున్న మహిళలు (ఫైల్ ఫొటో)

పందిరి సాగుతో రైతే రాజు

కూరగాయల సాగులో ఆదర్శం.. వెంకటాపూర్ రైతులు



వెంకటాపూర్‌లో పందిరి సాగు పద్ధతిలో సాగు చేసిన సొరకాయ పంట

- ఎకరాలో సాగు.. రూ.1.30 లక్షల ఆదాయం
- వరికి స్వస్తి ఆరుతడి పంటల వైపే అన్నదాతల మొగ్గు
- పొలం వద్దే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు
- 130 ఎకరాల్లో సాగు

నంగునూరు, జనవరి2: కూరగాయల సాగులో వెంకటాపూర్ రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల నుంచి వచ్చే కొద్దిపాటి నీటితో వరి సాగుచేసి నష్టపోకుండా డ్రిప్, స్ప్రిక్లర్లు, పందిరి సాగుతో కూరగాయలు పండిస్తున్నారు. తక్కువ





డ్రిప్ ద్వారా సాగ్తు చేస్తున్న టమాటా తోట, వృత్తంలో కాకర తోట



టమాటలను ఆటోలో లోడు చేస్తున్న రైతు

ఖర్చుతో అధిక లాభాలు గడిస్తున్నారు. వెంకటాపుర్‌లో కొన్ని సంవత్సరాలుగా కూరగాయలే అధికంగా పండిస్తున్నారు. వరి సాగు చేయడం వల్ల, ఎండాకాలంలో పంట చేతికి వచ్చే దశలో నీరు అందక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే డ్రిప్, పందిరి సాగు పద్ధతుల్లో కూరగాయలు సాగు చేస్తున్నారు. ఎకరాకు సరిపడే నీటితో బిందుసేద్యంతో నాలుగు ఎకరాల్లో కూరగాయలు పండిస్తున్నారు. ఎకరా సాగుపై ఏటా రూ.1.3 లక్షలు సంపాదిస్తున్నారు.

పందిరి సాగు

పందిరి సాగు కోసం ఎకరం భూమిలో 180 రాయి కనీలు పాతి, మూడు క్వింటాళ్ల వైరుతో పంది
రి అల్లాలి.
సుమారు రూ. 1.8 లక్షలు ఖర్చవుతుంది. రూ. లక్ష వరకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది. రూ.80 వేలు రైతు చెల్లించాల్సి ఉంటుంది. పందిరి సాగు ద్వారా సొరకాయ, బీర, కాకర, టమాటా పండించవచ్చు. ఇలా సాగు చేయడం వల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేయవచ్చు. పందిరి సాగులో మల్చింగ్ విధానం వల్ల పాలిథిన్ కవర్లు పరిచి, హోల్ చేసి ఎండ తగులకుండా విత్తనాలు నాటాలి. దీంతో కలుపు మొక్కల సమస్య ఉండదు. డ్రిప్ పద్ధతిలో నీటిని సరఫరా చేయొచ్చు. ట్రాక్టర్‌తో దున్నేందుకు అనుకూలంగా ఉంటుంది. రైతులు వరి సాగుకు స్వస్తి చెప్పి ఆరుతడి పంటలను సాగు చేస్తే అధిక దిగుబడితో పాటు లాభాలు పొందవచ్చు. గతంలో కూరగాయలను రైతులు మార్కెట్‌కు వెళ్లి అమ్మేవారు. ప్రస్తుతం వ్యాపారులే రైతుల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులకు ఫోన్ చేసి గిట్టుబాటు ధర ఉంటేనే రైతు కూరగాయలను అమ్ముతున్నాడు. రైతు వద్దకే వ్యాపారులు రావడం వల్ల వారికి రవాణా చార్జీలు మిగులుతాయి. వెంకటాపుర్‌లో సుమారు 100మంది రైతులు 130 ఎకరాల్లో మల్చింగ్, డ్రిప్, పందిరి సాగు విధానంతో కూరగాయలు పండిస్తున్నారు. ఇక్కడ ప్రధానంగా టమాట, సోరకాయ, బీర, మిర్చి, కాకర పండిస్తూ అధిక లాభాలు పొందుతున్నారు. ప్రతి రోజూ రైతుల తోటల వద్దకే వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ నుంచి వ్యాపారులు వచ్చి ట్రాలీ ఆటోల్లో కూరగాయలను తీసుకెళ్తారు. వేర్వేరు కూరగాయలు సాగు చేయడం వల్ల ఒకటి ధర పలుకకున్న మరో దానిపై లాభం పొందవచ్చు.

కోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేయాలి



కూరగాయలు కుళ్లిపోకుండా మండలాల వారిగా కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయాలి. కూరగాయలు పండించే రైతులకు ప్రేత్యేక రాయితీలు కల్పించాలి. ప్రబుత్వం ప్రోత్సహిస్తే అన్ని రకాల కూరగాయలు పండిస్తాం. సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లతోపాటు, యంత్రాలు కూడా మంజూరు చేయాలి.

– సురేందర్‌రెడ్డి, రైతు

రైతుకు గిట్టుబాటు లేదు



ఆరుగాలం కష్టించి పంట చేతికొచ్చే దశలోనే టమాటా ధర తగ్గి గిట్టుబాటు కావడం లేదు. ఒకప్పుడు రూ. వందకు కిలో పలికిన టమాట ప్రస్తుతం రూ. పది కూడా పలకడం లేదు. ప్రభుత్వం టమాటాకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి.

– నర్సింలు, రైతు, వెంకటాపూర్

ప్రభుత్వమే మద్దతు ధర కల్పించాలి



ప్రభుత్వం టమాటాకు కుడా మద్దతు ధర కల్పించాలి. మార్కెట్‌లో దళారులు చెప్పిన ధరకే రైతులు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అన్ని రంగాల్లో రైతులకే అన్యాయం జరుగుతున్నది. కనీసం కిలో టమాటకు రూ. 25 తక్కువ కాకుండ చెల్లించాలి.

– నర్సింహరెడ్డి, రైతు

చిగురించిన అన్నదాతల ఆశలు

- బిందు, తుంపర సేద్యంతో లాభాల బాటలో రైతన్నలు
- తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు
- ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతుల మొగ్గు



డ్రిప్‌తో నిరందిస్తూ సాగు చేసిన బంతిపూల తోట

కోహీర్: భూగర్భజలాలు అడగంటుతుండడంతో రైతులు బిందు, తుంపర సేద్యం వైపు మొగ్గు చూపుతున్నారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్, కోహీర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో రైతులు బిందు సేద్యంతో సాగు చేస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో తెలంగాణలో బిందు సేద్యం, తుంపర సాగు విస్తరిస్తున్నది. ఈ తరహా సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగు చేయొచ్చు. మైక్రో ఇరిగేషన్, ఉద్యాన శాఖ సంయుక్తంగా బిందు సేద్యం, తుంపర్ల సాగును ప్రోత్సహిస్తున్నాయి. జహీరాబాద్ నియోజకవర్గంలోనే వేల ఎకరాల్లో బిందు సేద్యంతో సాగు చేస్తున్నారు. మొక్కకు అవసరయ్యే నీరు మాత్రమే క్రమ పద్ధతిలో అందించే విధానాన్ని సూక్ష్మ నీటి పారుదల పద్ధతి అంటారు. ఇందులో బిందు సేద్యం, తుంపర్ల సేద్యం ముఖ్యమైనవి. బిందు సేద్యం వల్ల నీటితో పాటు విద్యుత్ కూడా ఆదా అవుతుంది. అధిక దిగుబడులు రావడంతోపాటు ఎరువులు, కూలీ ఖర్చులూ తగ్గుతాయి. చీడపీడలు తక్కువగా ఉండడంతో పురుగు మందుల కోసం డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఈ పద్ధతి ద్వారా మామిడి, ద్రాక్ష, దానిమ్మ, అరటి, జామతో పాటు వాణిజ్య పంటలైన చెరుకు, మిరుప, అలుగడ్డ, అల్లం, పసుపు, కూరగాయలు, పూల తోటలు సాగు చేసుకోవచ్చు.

ప్రభుత్వ ప్రోత్సాహం

ప్లాస్టిక్ పైపుల ద్వారా నీటిని స్ప్రింక్లర్లు, నాజిల్స్ తో మొక్కలపైన స్ప్రే చేయడమే తుంపర సేద్యం. ఈ పద్ధతిలో నూనె గింజలు, వేరుశనగ, కూరగాయ పంటలను పండించొచ్చు. బహుళ ప్రయోజనాలు ఉండడం, ప్రభుత్వ ప్రోత్సాహం లభించడంతో వేలాది మంది రైతులు బిందు సేద్యం, తుంపర సేద్యంపై మక్కువ చూపుతున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులు దరఖాస్తు చేసుకుంటే 100 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, ఎక్కువ భూమి ఉండే రైతులకు 80శాతం సబ్సిడీ ఇస్తున్నారు. కానీ జీఎస్టీ వల్ల రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు జీఎస్టీ చెల్లింపు కోసం ఎకరానికి అదనంగా రూ. 5,000 ఖర్చవుతుంది.



స్ప్రింక్లర్లతో నీరందిస్తూ సాగు చేస్తున్న ఉల్లిగడ్డ

బిందు సేద్యంతో సత్ఫలితాలు



గతంలో వర్షాలు లేక నీరందక పంటలు చేతికి వచ్చేవి కావు. బిందు సేద్యంతో పరిస్థితి మారింది. మా పొలంలో ప్రస్తుతం అల్లం, ఆలుగడ్డ, టమాట పంటలను బిందు సేద్యం ద్వారా సాగు చేస్తున్నాం. దీంతో నీరు వృథా కాకుండా పంటకు అవసరమైన మేరకే నీరు అందడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి.

–సత్యనారాయణ,బిలాల్‌పూర్

జీఎస్టీ భారాన్ని ప్రభుత్వమే భరించాలి



సబ్సిడీపైన డ్రిప్ పరికరాలు అందజేస్తున్నప్పటికీ జీఎస్టీ ప్రభావంతో ఎకరానికి రూ. 5,000 అదనంగా ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తున్నది. దీంతో సన్నకారు రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. జీఎస్టీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

–సాయిలు, రైతు, నాగిరెడ్డిపల్లి

అగ్గికి బతుకులు బుగ్గి..!

- రాజ్‌పేటలో భారీ అగ్ని ప్రమాదం
- ఐదు నివాస పూరిగుడిసెలు దగ్ధం
- మంటల్లో కాలిపోయిన సామగ్రి..
- మంటల్లో పేలిన వంటగ్యాస్ సిలిండర్



బాధితులతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎస్ఐ

హవేళిఘణాపూర్/మెదక్ రూరల్, జనవరి2: అగ్ని ప్రమాదం ఐదు కుటుంబాల బతుకులను రోడ్డు పాలు చేసింది. ఇంట్లో నిద్రిస్తుండగా ఒక్కసారిగా ఓ గుడిసెలో మంటలు చెలరేగడంతో అది వ్యాపించి ఐదు ఇళ్లకు చుట్టుకుంది. ఈ ప్రమాదంలో గ్యాస్ సిలిండర్‌పేలి ఒకరికి తీవ్ర గాయాలు కాగా సుమారు ఆరు లక్షలకుపైగా ఆస్తినష్టం జరిగిన ఘటన హవేళి ఘణాపూర్ మండలం రాజ్‌పేటలో మంగళవారం జరిగింది. రాజ్‌పేట గ్రామానికి చెందిన దాసు బతుకు దెరువు కోసం దుబాయ్ వెళ్లాడు. భార్య కవిత, ఇద్దరు పిల్లలతో కలిసి పూరిగుడిసెలో నివసిస్తుంది. సోమవారం రాత్రి ఎప్పటిలాగే ఇద్దరు పిల్లలతో కలిసి నిద్రలోకి జారుకుంది. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా గుడిసె నిప్పంటుకుంది. వేడికి నిద్రలేచిన కవిత ఇద్దరు పిల్లలతో పాటు ఒక్కసారిగా పరుగుపెట్టి చుట్టు పక్కల వారిని పిలిచింది. దీంతో వెంటనే అక్కడికి చేరున్న స్థానికులు ఇంట్లో ఉన్న సామగ్రిని బయట పడేందుకు ముందుకు వచ్చారు. బీరువాలో ఉన్న సామగ్రిని తీసుకు





బూడిదైన సామగ్రిని చూస్తూ కన్నీరు పెట్టిన బాధిత మహిళ

కాలిపోయిన వస్తువులను చూపిస్తున్న బాధితుడు

వచ్చేందుకు జోగు వెంకటి వెళ్లాడు. మంటలు భారీ స్థాయిలో పెరిగి వంట గదిలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో అక్కడే ఉన్న వెంకటికి తీవ్ర గాయాలయ్యాయి. సిలిండర్ పేలడం మూలంగా పక్కనే ఉన్న ఏసు, రాము, ఎర్రోళ్ల సాయిలు, స్వామి నివాస పూరిగుడిసెలపైమంటలు ఎగిసిపడ్డాయి. అప్పటికి ఇళ్లల్లో ఉన్న వారు బటయకు రావడంతో ప్రాణాపాయం జరగలేదు. దుబాయ్ వెళ్లేందుకు కర్రోళ్ల సాయిలు ఇంట్లో పెట్టుకున్న రూ. 75వేలు కాలిపోయాయి. అలాగే బియ్యం, నిత్యవసర సామగ్రి, నగదు, ఇతర సామగ్రి పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 6.5 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ప్రమాదంలో కాలిపోయిన నివాసాలన్ని పూరి గుడిసెలేకావడంతో మంటలు ఒక్కసారిగా వ్యాప్తి చెంది గంటల వ్యవధిలోనే కాలి బూడిదయ్యాయి. ఇంట్లో ఉన్న సామగ్రిని బయటకు తీసుకు వచ్చేందుకు కూడా అవకాశం లభించలేదు. కేవలం కట్టుబట్టలతో ప్రాణాలతో బయటపడ్డమని బాధితులు రోధిస్తూ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫైరింజన్‌కు సమాచారం ఇచ్చినా అది వచ్చేలోగానే సర్వం కాలిబూడదయ్యాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీకాంత్‌లు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. అగ్ని ప్రమాదానికి కారణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లనే జరిగిందని స్థానికులు వాపోతున్నారు.

సిలిండర్ పేలినా.. తప్పిన ప్రాణాపాయం

రాజ్‌పేటలో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణ నష్టం ఏమి జరకున్నా పెనుముప్పే తప్పింది. దాసు ఇంట్లో నిద్రిస్తున్న పిల్లలు పరుగు పెట్టి ప్రాణాలు కాపాడుకున్నారు. ఇంట్లో ఉన్న పత్రాలు, దుబాయ్‌లో ఉంటున్న భర్తకు సంబంధించిన పత్రాలు, ఇతర వస్తువులు అందులోనే ఉన్నాయని కవిత బోరున విలపిస్తుదంటూ అదే గ్రామానికి చెందిన వెంకటి వాటిని తీసుకు వచ్చేందుకు మంటలు ఉన్న లోపలికి వెళ్లే సాహసం చేశాడు. కానీ అదే క్షణంలో గ్యాస్ సిలిండర్ పేలడంతో గాయాలయ్యాయి. అది కొంత దూరంలో ఉండడంతో అతను గాయాలతో బటయపడ్డాడు. కానీ పెను ప్రమాదమే జరిగేదని స్థానికులు వాపోయారు. సర్వం కోల్పోయిన బాధితులు అందులో కాలిన వస్తువులను చూస్తూ బోరున విలపించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకున్నారు.

ఇసుక అక్రమ తరలింపు

- ఐదు ఆటోలను సీజ్ చేసిన పోలీసులు



సీజ్ చేసిన ఆటోలు

మెదక్ రూరల్, జనవరి 2: వాగులో నుంచి గుట్టుచప్పుడుగా ఇసుక తరలిస్తున్న ఆటోలు పోలీస్‌లు మంగళవారం సీజ్ చేశారు. మెదక్ మండలం బొల్లారం గ్రామ శివారులోని హల్దీవాగులో నుంచి ఉదయం నాలుగు గంటలప్రాంతంలో అక్రమంగా ఆటోల్లో ఇసుక తరలిస్తున్న సమాచారం మేరకు మెదక్ రూరల్ ఎస్ఐ లింబాద్రి దాడులు నిర్వహించారు. వాగులో నుంచి ఆటోల్లో ఇసుకనుతరలిస్తున్న మోగవత్ శ్రీను, మెగావత్ విఠల్, బానోత్‌రమేశ్‌లకు పట్టుకున్నారు. వారికి చెందిన మూడు ఆటోలు సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మరుగుదొడ్డి గుంతలో పడి పాడి గేదె మృతి



గుంతలో పడి మృతి చెందిన పాడిగేదే

రేగోడు, జనవరి 2: మరుగుదొడ్డి గుంతలో పడి పాడిగేదే మృతి చెందిన సంఘటన రేగోడు మండలంలోని మర్పల్లిలో మంగళవారం జరిగింది. మర్పల్లి గ్రామానికి చెందిన రైతు గొల్లరాముల పాడిగేదె మరుగుదొడ్ల కోసం తీసిన గుంతలో పడి మృతి చెందిందని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న మరుగుదొడ్ల గుంతలను పూర్తి చేయాలని కోరారు.

ఉపాధ్యాయులు లేరని పాఠశాలకు తాళం



పాఠశాలకు తాళం వేసి ఉన్న దృశ్యం

చిలప్‌చెడ్, జనవరి 2: గిరిజన తండాలోని పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయులు లేరన్న ఉద్దేశంతో ఆ పాఠశాలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన ఘటన మెదక్ జిల్లా చిలప్‌చెడ్ మండలం చండూర్ పంచాయతీ గుజిరి తండాలో జరిగింది. గుజిరి తండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 32 మంది విద్యార్థులు ఉండగా, ఒకే ఉపాధ్యాయ పోస్టు ఉంది. ఈ పోస్టు కూడా ఖాళీ ఉండటంతో తాత్కాలికంగా చండూర్‌కు చెందిన పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడిని తాత్కాలికంగా నియమించారు. కాగా ఈ మధ్య ఆ ఉపాధ్యాయుడిని కూడా తిరిగి సొంత పాఠశాలకు కేటాయించడంతో విద్యా వలంటీర్‌తో పాఠశాలను కొనసాగిస్తున్నారు. దీంతో తండా విద్యార్థులకు సరైన విద్యాబోధన జరుగడం లేదన్న ఉద్దేశంతో మంగళవారం సర్పంచ్ భర్త రాజు, తండావాసులు పాఠశాలకు తాళంవేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఈవో చంద్రశేఖర్ పాఠశాలను సందర్శించి తండావాసులతో మాట్లాడి పాఠశాలను తెరిపించారు.

అస్సాం ట్రెక్కింగ్ క్యాంపునకు మెదక్ ఎన్‌సీసీ విద్యార్థులు



క్యాంపునకు సెలక్షనైన క్యాడెట్స్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం

మెదక్ అర్బన్, జనవరి 2: అఖిల భారత స్థాయి సాహసోపేత ట్రెక్కింగ్ క్యాంపునకు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్స్ నవీన్‌కుమార్, నర్సాగౌడ్, షానవాజ్, మతిన్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ నరసింహం తెలిపారు. జనవరి 3 బుధవారం నుంచి ఈ నెల 14 వరకు అస్సాం రాష్ట్రంలో డిబ్రూగర్ పట్టణంలో జరిగే పర్వతాలు, గుట్టలను అధిరోహించు ట్రెక్కింగ్ క్యాంపులో పాల్గొననున్నారని ఎన్‌సీసీ లెఫ్టినెంట్ మనోజ్‌కుమార్ తెలిపారు. క్యాంపుకు ఎంపికైన ఎన్‌సీసీ క్యాడెట్స్‌ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు మనోజ్‌కుమార్, గణపతి అభినందించారు.

'ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి'

రామాయంపేట, జనవరి 2: ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని తపస్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ అన్నారు. మంగళవారం ఆయన రామాయంపేటలో మాట్లాడుతూ గత ఆర్నెల్ల కిందట కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి దీన్ని అమలు చేసేందుకు ఉపాధ్యాయ సంఘాల కృషి చేయడం జరిగిందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం అమలు విషయంలో నిర్లక్ష్య ధోరణి వల్లే జాప్యం జరుగుతోందన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేసి, ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రధాన సమస్య తీర్చాల్సి ఉందన్నారు. కొత్త మండలాల్లో ఎంఈవో పోస్టుల ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అంతేకాదు ఇన్‌చార్జి డీఈవోల మూలంగా విద్యారంగం సమస్యలతో సతమతమవుతోందన్నారు. ప్రతీ పాఠశాలలో డిజిటల్ తరగతుల బోధన తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రాంతంలోని అత్యధిక పాఠశాలల్లో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు లేకపోవడం మూలాన ప్రభుత్వ విద్యావ్యవస్థ సమస్యలో కూరుకుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగ సమస్యలను అధిగమించి నవతెలంగాణకు పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి సాంగని యాదగిరి, ప్రధాన కార్యదర్శి మెట్టు శేఖర్, రామాయంపేట మండల అధ్యక్షుడు చక్రవర్తి ఉన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెదక్ బల్దియా నెంబర్. 1

- తెలంగాణ మొదటి, జాతీయ స్థాయిలో ఆరో స్థానం
- సిటీజన్ బడ్డి యాప్ వినియోగంలో సత్తా చాటిన మెదక్ బల్దియా



బహిరంగ మలవిసర్జనకు వెళ్తున్నవారికి పూలు ఇచ్చి సత్కరిస్తున్న మున్సిపల్ సిబ్బంది (ఫైల్)



స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా చెత్తాచెదారం తొలగిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు (ఫైల్)

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 2: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ తెలంగాణ- స్వచ్ఛ మెదక్ కార్యక్రమంలో స్థానిక అధికారులు పరుగులు పెడుతున్నారు. స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలంటూ ఇంటింటికీ గిరికీలు కొడుతున్నారు. బస్తీలలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తే జరిమానాలు వేస్తామంటూ హెచ్చరికలు చేస్తున్నారు. మరో వైపు బహిరంగ మలవిసర్జనకు వెళితే అడ్డుకొని పూలు ఇచ్చి సత్కరిస్తున్నారు. ఇవే కాకుండా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ మెదక్, సిటీజన్‌బడ్డి యాప్‌లను వినియోగించాల్సిందిగా వ్యాపార, వాణిజ్య, నివాస గృహాలకు వెళ్తూ సూచిస్తున్నారు. కాలనీల మూలమలుపుల వద్ద చెత్త వేయరాదని సున్నంతో హెచ్చరికలు రాస్తూ ప్రజల్లో మార్పులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. స్వచ్ఛ మెదక్, సిటీజన్ బడ్డీ యాప్‌ల ద్వారా బల్దియాకు చేరుకున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పై కార్యక్రమాలను చేపడుతున్న బల్దియా అధికారులు ఆదర్శంగా నిలిచిన బోడుప్పల్ దంపుయార్డును కూడా మంగళవారం పరిశీలించారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మెదక్ బల్దియా మొదటి స్థానం కైవసం చేసుకోవడానికి నిత్యం కాలనీల వెంట అధికారులు బృందాలుగా వెళ్లి ప్రజల్లో చైతన్యం తేవడానికి కృషి చేస్తున్నారు.

రాష్ట్రంలో ప్రథమ స్థానం

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ మెదక్, సిటీజన్ బడ్డి యాప్‌ల వినియోగంలో మెదక్ బల్దియాకు ప్రథమ స్థానం దక్కింది.

ఎంపిక ప్రక్రియకు ఇంకా సమయం ఉన్నప్పటికీ మంగళవారానికి రాష్ట్రస్థాయిలో మెదక్ బల్దియా మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. జాతీయస్థాయిలో 6వ స్థానంలో నిలిచి అందరి చూపును ఆకట్టుకుంది. లక్ష జనాభాలోపు గల మున్సిపాలిటీల్లో మెదక్ మున్సిపాలిటీ యాప్‌ల వినియోగానికి గానూ ఈ అవకాశాన్ని అందుకుంది. యాప్‌లను డౌన్‌లోడు చేసుకోవడమే కాకుండా వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తున్నందుకు ఈ ర్యాంకులు వరించాయి.

స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం చివరిదశకు చేరుకునే వరకు అధికసంఖ్యలో యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని ఫిర్యాదులు చేస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చని కమిషనర్ ప్రసాద్‌రావు తెలిపారు. మంగళవారం నాటికి రాష్ట్రంలో ప్రథమం, జాతీయస్థాయిలో ఆరవ స్థానం దక్కడానికి కృషి చేసిన మున్సిపల్ అన్ని విభాగాల అధికారులను ఆయన అభినందించారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి



ఎంపీటీసీ సభ్యుల ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటెల రాజేందర్

జోగిపేట, జనవరి2: ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపీటీసీ సభ్యుల ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షులు సీహెచ్.ప్రభాకర్ రెడ్డి, రమేశ్ కోరిక మేరకు మంత్రి, మంగళవారం తన అధికారిక నివాసంలో క్యా లెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎంపీటీసీల ఫోరం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు.

ఉపకారవేతనాలకు దరఖాస్తులు

మెదక్ రూరల్, జనవరి 2: జిల్లాలో ప్రభుత్వం పాఠశాలలకు చెందిన 9, 10 తరగతుల బీసీ విద్యార్థులు ఉపకారవేతనాల కోసం ఈ నెల 12లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలకు చెందిన విద్యార్థుల దరఖాస్తులను అందజేయాలని సూచించారు. విద్యార్థుల ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, మీసేవా నుంచి పొందిన కుల, ఆదాయ పత్రాలతోపాటు బ్యాంకు పాస్ బుక్కు జీరాక్స్‌లను జత చేసి ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈనెల 12 లోగా జిల్లా బీసీ సంక్షేమశాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

5న స్కీం వర్కర్ల సదస్సు

మెదక్‌రూరల్, జనవరి 2: ఈ నెల 5న జరిగే స్కీం వర్కర్ల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ కోశాధికారి నర్సమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 17న స్కీం వర్కర్లకు ఉద్యోగుల భద్రత, కనీస సౌకర్యాల అమలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాల కోసం దేశ సమ్మె ఉంటుందన్నారు. దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ, ఆశావర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ, వీవోఏలతో పలువురు హాజరు కావాలని కోరారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై ఆర్‌డీఎంఏ ఆకస్మిక తనిఖీ

జోగిపేట, జనవరి2: అందోలు -జోగిపేట నగరపంచాయతీ పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిన బిల్లులు చెల్లించడం లేదని ఫిర్యాదు రావడంతో రీజియనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఆర్‌డీఎంఏ) షాహిద్ మసూద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఎస్‌టీవో కార్యాలయానికి తాళం

- అద్దె చెల్లించడం లేదంటూ... ఇంటి యజమాని
- గంట పాటు బయటే నిరీక్షించిన సిబ్బంది
- ఎస్‌టీవో హామీతో తీసిన తాళం



తాళం వేయడంతో బయట నిరీక్షిస్తున్న ఉద్యోగులు

నర్సాపూర్, జనవరి 2: అద్దె చెల్లించడం లేదన్న ఉద్దేశంతో ప్రభుత్వ కార్యాలయానికే ఏకంగా తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. సబ్ ట్రెజరీ కార్యాలయం (ఎస్‌టీవో) గత ఆగస్టు నుంచి నర్సాపూర్‌లోని న్యాయవాది జాఫర్ ఇంట్లో అద్దెకు కొనసాగుతోంది. ఎస్ఎఫ్‌టీకి మూడు రూపాయల చొప్పున అద్దె చెల్లిస్తామని అద్దె తీసుకున్న సమయంలో అధికారులు ఒప్పందం చేసుకున్నారు. అయితే ఏడాది దాటుతున్న అందుకు సంబంధించిన అద్దె చెల్లించకపోవడంతో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోవడమే కాకుండా నోటీసులు కూడా జారీ చేశారు. వారం రోజుల క్రితం పత్రిక ముఖంగా ఇంటి యజమాని తెలిపాడు. అయితే అద్దె ఇవ్వకపోవడంతో మంగళవారం ఏకంగా తాళం వేశాడు. దీంతో 10:30 గంటలకు కార్యాలయంలో విధులు నిర్వహించడానికి వచ్చిన సిబ్బందితో పాటు కార్యాలయానికి పని మీద వచ్చిన వారు బయటే నిరీక్షించాల్సి వచ్చింది.

చివరకు ఎస్‌టీవో వచ్చి ఇంటి యజమానితో చర్చించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అద్దె చెల్లించేలా ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడంతో గంట తర్వాత కార్యాలయం తెరుచుకుంది.

అద్దె ఇవ్వడం లేదనే తాళం వేశా

గత ఆగస్టు నుంచి మా భవనంలో ఎస్‌టీవో కార్యాలయం అద్దెకు కొనసాగుతోంది. అయితే వేయి ఎస్ఎఫ్‌టీల వరకు ఉన్న తన భవనానికి ఎస్ఎఫ్‌టీకి మూడు రూపాయలు చెల్లిస్తామని చెప్పారు. ఇంతవరకు ఆ అద్దె కూడా ఇవ్వకపోగా ఇదే ప్రభుత్వపరంగా మరో భవనంలో కొనసాగుతున్న ఓ గురుకుల పాఠశాలకు ఎస్ఎఫ్‌టీకి ఆరు రూపాయలు చెల్లిస్తున్నారు. అదే విధంగా తనకు కూడా ఆరు రూపాయలతో మొత్తం అద్దె చెల్లించాలి.

—జాఫర్, ఇంటి యజమాని

బడ్జెట్ మంజూరు కాలేదు

అద్దెకు సంబంధించిన బడ్జెట్ మంజూరు కాకపోవడంతో ఇవ్వలేకపోయామని ఎస్‌టీవో నర్సింహచారి పేర్కొన్నారు. తాళం వేసిన విషయమై ఆయనతో సంప్రదించగా అద్దె చెల్లించాల్సింది వాస్తవమేనని బడ్జెట్ రాగానే ఇస్తామని చెప్పారు.

— ఎస్‌టీవో నర్సింహచారి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోల్ల శ్రీనివాస్

సిద్దిపేట, జనవరి 2 : సీఎం కేసీఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాకు మరో పదవి వరించింది. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన టీఆర్ఎస్ నాయకుడు ఎర్రోల్ల శ్రీనివాస్‌ను నియమించారు. ఎర్రోల్ల శ్రీనివాస్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాలను ఏకం చేసి ఉద్యమింపజేయడంలో కీలకంగా వ్యవహరించారు. మలి దశ ఉద్యమం ఊపందుకున్న దశలో ఆయన టీఆర్ఎస్‌లో చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రోల్ల శ్రీనివాస్ సేవలను గుర్తించి మంగళవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వుల ప్రతిపై సంతకం చేశారు.

2018లో జిల్లాను అగ్రభాగాన నిలపాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ భారతీహోళికేరి సూచన



కేకును కట్ చేస్తున్నకలెక్టర్ భారతిహోళికేరి

మెదక్, జనవరి 2: ఈ నూతన సంవత్సరంలో అధికారులంతా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి జల్లాను అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భారతీహోళికేరి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జాయింట్ కలెక్టర్ నగేష్, డీఆర్వో రాములు, జిల్లా, రెవెన్యూ అధికారులు, టీఎన్‌జీవోలు, వ్యవసాయశాఖ అధికారులు, వైద్యాధికారులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అందుకోవడంలో జిల్లాలోని అధికారులు, ఉద్యోగులందరూ కృషి చేశారన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ సంవత్సరంలో కూడా ప్రతి ఒక్కరూ జిల్లాను రాష్ట్రస్థాయిలో నిలపాలని సూచించారు. రెవెన్యూశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు భూప్రక్షాళన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రభుత్వ లక్ష్యాన్ని అందుకునేందుకు కృషి చేయాలన్నారు. విధి నిర్వాహణతో పాటు కుటుంబంతో కూడా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

ఎంసీఐ బిల్లును వ్యతిరేకిస్తూ ఓపీ సేవలు బంద్



కలెక్టర్‌కు విన్నవిస్తున్న ఐఎంఏ సంఘం



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

మెదక్ అర్బన్, జనవరి 2: నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) 12 గంటల పాటు రోజువారీ విధులను బహిష్కరించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆస్పత్రిలో ఔట్‌పేషెంట్ సేవలను నిలిపివేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజయ్‌కుమార్, కోశాధికారి డాక్టర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఐఎంఏ స్థానంలో జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటుకు కేంద్రం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. ఓమియో, ఆయుర్వేద కోర్సులు చేసిన డాక్టర్లను ఓబ్రిడ్జి కోర్సు చేశాక ఆధునిక వైద్యం చేపట్టేందుకు అనుమతించాలన్న నిబంధన చేర్చాలన్నారు. బిల్లు కారణంగా వైద్య రంగంతో సంబంధం లేని వారికి వైద్యులు జవాబుదారీగా ఉండాల్సి వస్తోందని ఆరోపించారు. మెడికల్ బిల్లులో ఉన్న క్రాస్‌పథిని (ఆల్టర్నేటివ్ మెడిసన్) వ్యతిరేకిస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రైవేటు మెడికల్ కాలేజీల పైనా ప్రభుత్వ ఆధిపత్యం పెరగనున్నట్లు తెలిపారు. ఈ బిల్లు వల్ల అవినీతి ఎక్కువయ్యే ఆస్కారం ఉందన్నారు. వెంటనే బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ భారతి హోళికేరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ఉపాధ్యక్షులు పి. చంద్రశేఖర్, టీవీ రమణాచారి, వైద్యులు రాంబాబు, మహేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ భారతి బదిలీ

- డిప్యూటీ స్పీకర్‌తో విభేదాలే కారణం
- జిల్లా ఆవిర్భావం నుంచి ఎడమొహం.. పెడమొహం
- ఓడీఎఫ్, విద్య, వైద్యంపై తనదైన మార్క్ చూపిన భారతి
- మిగిలిన శాఖలపై దృష్టి అంతంతమాత్రమే
- జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా నియామకం
- ఇన్‌చార్జిగా సంగారెడ్డి కలెక్టర్ మానిక్కరాజ్‌కు బాధ్యతలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, మెదక్)

కలెక్టర్ బదిలీపై వచ్చిన ఊహాగానాలు నిజమయ్యాయి. జిల్లా తొలి కలెక్టర్ భారతి హోళికేరి బదిలీ అయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె స్థాన చలనానికి ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డితో విభేదాలే ఇందుకు కారణమనే గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లా బాధ్యతలను సంగారెడ్డి కలెక్టర్ మానిక్కరాజ్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

జిల్లా ఆవిర్భావం నుంచి పొసగని తీరు

జిల్లాల పునర్విభనలో ఉమ్మడి మెదక్ మూడు జిల్లాలుగా విడిపోయింది. మెదక్ జిల్లా తొలి కలెక్టర్‌గా భారతి హోళికేరిని 2016, అక్టోబరు 11న ప్రభుత్వం నియమించింది. అంతకుముందు ఉమ్మడి రాష్ట్రంలో ఆమె మెదక్ రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. జిల్లా కేంద్రమైన మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డితో పలు అంశాల్లో విభేదాలు ఏర్పడ్డాయి. శాశ్వత కలెక్టరేట్ స్థలం ఎంపిక విషయంలో ఇవి మరింత ముదిరాయి. రాజ్‌పేట శివారులో నిర్మించాలని టీఆర్‌ఎస్ నేతలు, పట్టణ శివారులోని ఔరంగాబాద్‌లోనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు సమాచారం. ప్రస్తుతం కలెక్టర్ సూచించిన ఔరంగాబాద్‌లోనే కలెక్టరేట్ నిర్మాణానికి స్థలం ఎంపికయింది. ఇవేకాక పలు అభివృద్ధి పనుల విషయాల్లోనూ ఇదే పునరావృతమయింది. గతంలో మంత్రి హరీశ్‌రావు మెదక్‌కు వచ్చిన సందర్భంలో ఇద్దరికీ సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ సయోధ్య కుదరలేదు. అదేవిధంగా అక్టోబరు 11న జరిగిన జిల్లా తొలి ఆవిర్భావ వేడుకలకు డిప్యూటీ స్పీకర్‌కు జిల్లా అధికారుల నుంచి ఆహ్వానం అందలేదు. అంతేగాక వేదికపై ఏర్పాటు చేసిన బ్యానర్‌లోనూ ఫొటో గాని, పేరుగాని లేకపోవడం పద్మాదేవేందర్ రెడ్డి తీవ్ర మనస్తాపం చెందారు. ఆ సంఘటన నాటి నుంచి కలెక్టర్ బదిలీ కానున్నారే ప్రచారం సాగింది. అయితే భూప్రక్షాళన కార్యక్రమం జరుగుతుండటడంతో అది ముగిసిన తర్వాత బదిలీ ఉంటుందని అందరూ భావిస్తూ వచ్చారు. ఊహించినట్లుగానే భూప్రక్షాళన ముగియగానే బదిలీ అయ్యారు.

ఓడీఎఫ్, విద్య, వైద్యంపైనే దృష్టి

జిల్లాలో 15 నెలలపాటు కలెక్టర్‌గా భారతి హోళికేరి పనిచేశారు. మరుగుదొడ్ల నిర్మాణం, విద్య, వైద్య శాఖలపై తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించడంలో ఆమెదే ముఖ్యపాత్ర. ప్రత్యేకాధికారులను నియమించి అసాధ్యమనుకున్న కార్యక్రమాన్ని చేసి చూపారు. అదేవిధంగా ఐఐటీ–హైదరాబాద్‌తో కలిసి కౌడిపల్లి మండలంలోని భుజరంపేటలో ఇంటింటా మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల నిర్మాణం వంటివి పూర్తి చేశారు. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఉన్నత్ భారత్ అభియాన్‌లో భాగంగా స్వచ్ఛతా అవార్డుకు కలెక్టర్‌ను ఎంపిక చేసింది. గత సెప్టెంబరు 14న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి జగదేవకర్‌చే ఆమె అవార్డు అందుకున్నారు. అంతేకాకుండా గతేడాది నవంబరు 16న జిల్లాను ఓడీఎఫ్ జిల్లాగా అధికారికంగా ప్రకటించారు. అంకుర విద్యా బోధన అమలుచేయడంలో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పలు చర్యలు చేపట్టారు. కాని మిగిలిన శాఖలపై ఆమె అంతగా దృష్టి సారించలేదని అభిప్రాయం సర్వత్రా ఏర్పడింది. ముఖ్యంగా అధికారులపై వచ్చే ఆరోపణలు, ఇతరత్రా అంశాలను చూసీచూడనట్లు వ్యవహరించానే అభిప్రాయం ఉంది. మొత్తం మీద కలెక్టర్ బదిలీ అంశం జిల్లాలోని అటు అధికార, ఇటు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



కేంద్ర మంత్రిచే స్వచ్ఛతా అవార్డును అందుకుంటున్న భారతి హోళికేరి



ఇన్‌చార్జి కలెక్టర్‌గా మానిక్కరాజ్

భారతి హోళికేరిని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆమె స్థానంలో ఇంకా ఎవరికీ పోస్టింగ్ ఇవ్వలేదు. దీనిని బట్టి త్వరలోనే ఐఏఎస్‌ల బదిలీలు ఉంటాయని స్పష్టమవుతున్నది. సంగారెడ్డి కలెక్టర్ మానిక్కరాజ్ కన్నన్‌కు ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది. ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించే అవకాశముంది.

ఆపన్నులకు సీఎంఆర్‌ఎఫ్ అండ

- టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డి



చెక్‌ను అందజేస్తున్న దేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 2: ఆపన్నులకు సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందని టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్‌లో ఉప సభాపతి క్యాంపు కార్యాలయంలో రూ.5.39లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 26మందికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తున్నట్లు చెప్పారు. వైద్య చికిత్సలు చేయించుకున్న వారు సంబంధిత బిల్లులను స్థానిక ఉపసభాపతి క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లావణ్యారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్, సర్పంచ్ సాంబశివరావు, లింగారెడ్డి, జయరాంరెడ్డి, సాయిలు, నర్సింలు పాల్గొన్నారు.

సాక్షర భారత్‌కు మంగళం

- డిసెంబరుతో ముగిసిన పథకం?
- 2012 నుంచి గడువు పెంపు
- అందని పొడిగింపు ఆదేశాలు



సాక్షర భారత్ పరీక్ష రాస్తున్న వయోజనులు (ఫైల్)

తూప్రాన్, జనవరి 2: వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన 'సాక్షర భారత్' పథకం నిలిచిపోయింది. అనుకున్న లక్ష్యం నెరవేరిందో లేదోగానీ, కార్యక్రమం 2017 డిసెంబరుతో ముగించారు. 2012 నాటికి వయోజనులను విద్యావంతులుగా చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం నిర్ణయించింది. అయితే ఏటా దాన్ని పొడిగిస్తున్నది. 2017 మార్చి నాటికి ముగిసిపోగా, మరో 6 నెలలు పొడిగించింది. సెప్టెంబరుతో ముగియగా మరో 3నెలలు డిసెంబరు నెలాఖరుకు కొనసాగించింది. పొడగింపు కాలం తక్కువగా ఉండడంతో అధికారులు పనులన్నీ కాగితాల్లోనే చక్కబెట్టారు. 'సాక్షర భారత్' పొడిగింపుపై ఆదేశాలు రాకపోవడంతో పథకం ముగిసినట్టేనని భావిస్తున్నారు.

వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు 2009లో అప్పటి కేంద్ర ప్రభుత్వం 'సాక్షర భారత్' కార్యక్రమానికి రూపకల్పన చేసింది. 2012 నాటికి 80శాతం వయోజనుల్లో అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో పథకాన్ని ప్రవేశపెట్టింది. 2001 జనాభా లెక్కల ఆధారంగా 7కోట్ల మంది వయోజనులను విద్యావంతులుగా మార్చాలని నిర్ణయించింది. ఇందులో కోటి 40లక్షల మంది ఎస్సీలు, 80 లక్షల మంది ఎస్టీలు, కోటి 20లక్షల మంది ముస్లింలు, 3.60కోట్ల మంది ఇతరులను అక్షరాస్యులు మార్చాలని నిర్ణయించింది. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సెప్టెంబరు 8న సాక్షరభారత్ ఏర్పాటుకు నిర్ణయించగా, 2009 సెప్టెంబరు 9న అప్పట్లో ప్రధానమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించారు. అక్టోబరు 1న పథకం అమలు చేయగా, రాష్ట్రాల్లో డిసెంబరు 14న ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 365 జిల్లాల్లో చేపట్టగా, తెలంగాణలో హైదరాబాద్ మినహా 9జిల్లాల్లో ప్రారంభమైంది. ఇందులో ప్రధానంగా ప్రాథమిక అక్షరాస్యత, విద్య, వృత్తి నైపుణ్యాలు, కొనసాగింపు విద్యలు చేపట్టడానికి నిర్ణయించారు. జాతీయ సగటు అక్షరాస్యత 75.04 ఉండగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 61.42శాతమే ఉంది. అక్షరాస్యతను 80 శాతం పెంచేందుకు ఈ పథకం మొదలయింది. 46 మండలాల్లో 1,059 పంచాయతీల్లో అధికారులు చేపట్టారు. ఇందుకు జిల్లా, మండల, గ్రామ కోఆర్డినేటర్లను ఏర్పాటు చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి మెదక్ జిల్లాలో 13,60,244మంది పురుషులు, 13,57,745మంది మహిళలుగా మొత్తం 27,17,989మంది ఉన్నారు. ఇందులో 4,83,984 మంది పురుషులు, 6,03,236 మంది మహిళ నిరక్షరాస్యులని గుర్తించారు. 2014–15 సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం ఉమ్మడి మెదక్ జిల్లాలో 15నుంచి 50 మధ్య వయస్కులైన నిరక్షరాస్యులు 10,50834మంది ఉన్నట్లుగా గుర్తించారు. ఇందులో మహిళలు 5,78,451 మంది, పురుషులు 4,72,383 మంది ఉన్నారు. జిల్లాలో 1,09,089మంది పురుషులు, 1,80,361మంది మహిళలుగా 2,89,450మంది నిరక్షరాస్యులున్నారు. వారిని అక్షరాస్యులుగా మార్చేసి జాతీయ అక్షరాస్యత (ఎన్‌ఐఓఎస్) పరీక్షలు కూడా రాశారు. 5 దశల్లో జిల్లాలో 6,23,260 మందిని తీసుకోగా, 4,68,742మంది లక్ష్యం చేరుకున్నారు. 2015 నాటికి నిర్వహించిన ఎన్‌ఐఓఎస్ 6 పరీక్షల్లో 2,52,518 మంది మహిళలు, 57,595 మంది పురుషులుగా 3,10,113 మంది విజయం సాధించారు. సాక్షరభారత్ పథకం కొనసాగింపుతో సంగారెడ్డి జిల్లాలో పురుషులు 73.04శాతం, మహిళలు 60.84 శాతం, మెదక్ జిల్లాలో పురుషులు 67.51 శాతం, మహిళలు 45.15 శాతం సాధించారు. సాక్షరభారత్ పథకాన్ని పొడిగిస్తూ సాగించినప్పటికీ, ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరలేదు. 80శాతం అక్షరాస్యత సాధించడానికి మరికొంత కాలం కొనసాగించాల్సి ఉంది. సాక్షరభారత్‌లో వయోజనులను అక్షరాస్యులుగా మార్చే వాలంటీర్లకు కనీస భృతి చెల్లింపులు లేకపోవడంతో అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు. ఇందులో పనిచేస్తున్న గ్రామ కోఆర్డినేటర్లకు 15నెలలు, మండల కోఆర్డినేటర్లకు 9నెలల వేతనాలు చెల్లింపులు నిలిచిపోయాయి.

కొనసాగింపుపై ఆదేశాల్లేవు



సాక్షరభారత్ కొనసాగింపుపై ఏలాంటి ఆదేశాలు రాలేదు. అక్టోబరు నుంచి డిసెంబరు వరకు పొడిగిస్తూ ఆదేశాలు రావడంతో నిర్వహించాం. మళ్లీ ఆదేశాలు జారీ చేస్తే పథకం కొనసాగిస్తాం. గ్రామ కోఆర్డినేటర్ల వేతనాల బడ్జెట్ అందగానే అందజేస్తాం.

– రామేశ్వర్‌రావు, డీడీ, ఉమ్మడి జిల్లా

బోడుప్పల్‌కు బల్దియా బృందం

- తడి, పొడి చెత్తసేకరణపై పరిశీలన

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 2: స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మెదక్ బల్దియా కమిషనర్ ఆధ్వర్యంలో ఓ బృందం మంగళవారం మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌లో చెత్త నిర్వహణను పరిశీలించింది. కమిషనర్, శానిటేషన్, మెప్మా, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు తడి, పొడి చెత్త వేరుచేసే విధానం, డంపుయార్డు వద్ద పార్కు నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆదర్శంగా నిలిచిన బోడుప్పల్ డంపుయార్డును పరిశీలించి తాము అందిస్తున్న సేవల్లో మార్పులు తీసుకురానున్నట్లు చెప్పారు. ముఖ్యంగా శానిటేషన్ జవాన్లకు ఈ స్టడీటూర్ ఎంతగానో ఉపయోగపడనుందన్నారు. కార్యక్రమంలో శానిటేషన్, ఇంజనీరింగ్, మెప్మా అధికారులు ఉన్నారు.



డంప్‌యార్డును పరిశీలిస్తున్న దృశ్యం

ఆరుతడి పంటలపై రైతుల ఆసక్తి

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

హవేళీఘణపూర్, జనవరి 2: రైతులు యాసంగిలో ఆరుతడి పంటలపై మొగ్గుచూపుతున్నారు. మండలపరిధిలోని చౌట్లపల్లి, నాగాపూర్, సుల్తాన్‌పూర్, శమ్నాపూర్, గంగాపుర్ తదితర గ్రామాల్లో అత్యధికంగా మొక్కజొన్న పంటను పండిస్తున్నారు. ఈ ప్రాంతంలో రైతులు బోరుబావులపై ఆధారపడి పంటలను సాగుచేస్తారు. ప్రస్తుతం ఉన్న నీళ్ల పశువుల దాహార్తి తీర్చడానికే సరిపోతాయి. వర్షాకాలంలోకూడా చెరువుల కింద పంటలను సాగు చేయలేదు. బోరుబావులవద్దనే పంటలు సాగు చేశారు. ఎంఎన్ కెనాల్ పరిధిలోని గ్రామాల్లో వరిపంటను సాగుచేస్తున్నారు. గిరిజనతండాల్లో పలువురు రైతులు కొద్దిమొత్తంలో కూరగాయల పంటలు సాగు చేసి విక్రయిస్తున్నారు.

సాగుపై అవగాహన

రైతులు ఇతర పంటల కోసం పెట్టుబడులు పెట్టి నష్టపోకుండా వ్యవసాయాధికారులు ఆరుతడి పంటల సాగుపై రైతుల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఆరుతడి పంటలు పండించాలని, జీవామృతం వాడకంతో పాటు సాగులో


శమ్నాపూర్‌లో సాగుచేస్తున్న మొక్కజొన్న పంట

సేంద్రియ ఎరువుల వాడకంపై అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. అలాగే ఫసల్ బీమా యోజన పథకం గురించి రైతులకు వివరించారు. మండలంలో మొక్కజొన్న పంటను 500 ఎకరాలు, వాణిజ్య పంటైన చెరుకు 200 ఎకరాలు, కూరగాయల పంటలను 50 ఎకరాల్లో రైతులు సాగుచేస్తున్నారని వ్యవసాయధికారులు తెలిపారు.

ఆరుతడి పంటలపై అవగాహన కల్పించాం



సరైనవర్షాలు కురియకపోవడంవల్ల భూగర్భజలాలు తగ్గే అవకాశం ఉన్నందున రైతులందరూ ఆరుతడిపంటలే సాగు చేసుకోవాలని అవగాహన కల్పించాం. ఫసల్‌బీమా యోజన పథకం వల్ల కలిగే లాభనష్టాలను వివరించాం. రైతులు ఆరుతడి పంటలు పండిస్తూ మార్కెట్ విక్రయిస్తూ అధిక లాభాలు పొందుతున్నారు.

– నాగమాధురి, వ్యవసాయాధికారిణి

మొక్కజొన్న సాగు చేస్తున్నా



నాకున్న రెండెకరాల్లో మొక్కజొన్న పంటను సాగుచేస్తున్నా. ఈసారి వర్షాలు తక్కువగా కురియడంతో బోరు బావుల్లో నీరు తగ్గిపోయింది. అందుకే ఈ పంటను సాగుచేస్తున్నా. నీళ్ల చాలక పంట మధ్యలో ఎండిపోవడం వల్ల పెట్టిన పెట్టుబడులతో పాటు చేసిన కష్టంమొత్తం వృథాఅవుతోందని భావించి ఈ ఆరుతడి పంటను సాగుచేశా.

– బాలియా, గిరిజన రైతు వాడి తండా

వ్యాధి నిర్ధారణతోనే చికిత్స చేయించుకోవాలి

ఎంపీడీవో బస్వనప్ప

రేగోడు, జనవరి2: వ్యాధి నిర్ధారణతో చికిత్స చేసుకుంటే మంచి ఫలితం వస్తుందని ఎంపీడీవో బస్వనప్ప అన్నారు. మంగళవారం రేగోడు ప్రభుత్వ ఆసుపత్రిలో సంపూర్ణ స్వస్థత, ఆరోగ్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు. క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు ముందుగా గుర్తించడం వల్ల వ్యాధిని నిర్మూలించడం సులువుగా ఉంటుందని అన్నారు. గ్రామాలలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు రోగ నిరోధక పరీక్షలు చేస్తారని అందరూ సహకరించాలని వైద్యాధికారి శ్వేతప్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సునీతానారాయణ, రవీందర్, సంగమేశ్వర్, నాయకులు భూంరెడ్డి, అంజయ్య, జగిర్యాల రాములు, ఆసుపత్రి సూపర్‌వైజర్లు మైసమ్మ, ఈశ్వర్‌గౌడ్, ఆరోగ్యమిత్ర రమేష్ సిబ్బంది కమల్ తదితరులు ఉన్నారు. అనంతరం వ్యాది నిర్ధారణ కిట్లను ఆశ కార్యకర్తలకు అందించారు.


కిట్‌లను అందజేస్తున్న సిబ్బంది

బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

హవేళీఘణపూర్,జనవరి2: మంగళవారం మండల పరిధిలోని రాజిపేట గ్రామంలో సోమవారం రాత్రి 5 పూరిళ్లు దగ్ధమై వీధిన కుటుంబాలకు ద్వారకాచారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ మ్యాడం బాలకృష్ణ నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాలను ప్రభు త్వం కూడా ఆదుకోవాలని, పలు స్వచ్ఛంద సంస్థలు సైతం ముందుండి వారికి చేయూతనందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేఖా నాగేశ్వర్‌రావు, తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీకాంత్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

రేగోడు, జనవరి 2: టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను మంగళవారం రేగోడు ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను, సీపీఎస్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేస్తామని టీఎస్‌యూటిఎఫ్ మండలాధ్యక్షుడు నాగయ్య, జిల్లా కార్యదర్శి అజయ్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, రాజు, గంగారం, సాయిలు, విఠల్‌నాయక్, హన్మాండ్లు, బీరయ్య, సీఆర్పీ సంతోష్, ఉన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

'మహిళల చదువు కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే'

మెదక్ రూరల్, జనవరి 2: మహిళల చదువు కోసం కృషి చేసి సావిత్రిబాయిపూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీమాస్ రాష్ట్ర కమిటి సభ్యుడు భూపతి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం టీ–మాస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాలిక జూనియర్ కళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా సెమీనార్‌ను నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే కృషివల్ల దేశంలో ఎంతోమంది బడుగు, బలహీన వర్గాల మహిళలకు చదువు నేర్పిన గొప్ప వ్యక్తిగా కీర్తించారు. సతీసహగమనం, భర్త మరణిస్తే వితంతులకు పెళ్లిళ్లు చేసి కొత్తజీవితాన్ని అందించారన్నారు. మహిళల కోసం చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం సావిత్రిబాయిపూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగాప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీ–మాస్ జిల్లా కన్వీనర్ నాగరాజు, ఉపాధ్యాయురాలు కవిత, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు నీలంబాబు, కళాశాల ఆధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత కరెంట్ ఇవ్వాలి

రేగోడు, జనవరి 2: రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్న ప్రభుత్వం పేద ప్రజల ఇళ్లకు ఉచిత కరెంట్ ఇవ్వాలని మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు గున్న సంగమేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పీటీసీ

నిజాంపేట, జనవరి 2: నిజాంపేట మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో సీసీరోడ్డు పనులను జడ్పీటీసీ బిజ్జ విజయలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీరోడ్డు పనులకు ఎస్‌బీఫ్ నుంచి రూ. 6 లక్షల నిదులు మంజూరయ్యాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణరాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమలగౌడ్, మాజీ ఎంపీపీ బిజ్జ సంపత్, ఎంపీటీసీ వెంకటస్వామి, వై. వెంకటేశం, స్వామిగౌడ్ పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ విజయలక్ష్మి

జిల్లా కలెక్టర్‌కు కొత్త సంవత్సర శుభాకాంక్షలు


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

మెదక్ అర్బన్, జనవరి 2: నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి, జేసీ నగేశ్‌కు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, నోడల్ అధికారి మధుమోహన్, డీసీఈబీ ఏడీ శోభారాణి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

వీఆర్వోవోల సంఘం ఆధ్వర్యంలో

మెదక్ రూరల్, జనవరి2: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా వీఆర్‌వోల సంఘం నేతలు కలెక్టర్ భారతి హోళికేరిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌కు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీఆర్‌వోల సంఘం జిల్లా అధ్యక్షుడితో పాటు పలువురు వీఆర్వోలు, సభ్యులు పాల్గొన్నారు.


శుభాకాంక్షలు తెలియజేస్తున్న వీఆర్వోల సంఘంనేతలు

నేడు బిషప్ బంగ్లాలో న్యూఇయర్ వేడుకలు


మెదక్ బిషప్ ఏసీ సాల్మాన్‌రాజ్

మెదక్అర్బన్, జనవరి2: న్యూఇయర్ వేడుకలను మెదక్ చర్చి బిషప్ బంగ్లాలో బుధవారం సాయంత్రం 7 గంటలకు నిర్వహిస్తున్నట్లు బిషప్ ఏసీ సాల్మాన్‌రాజ్ మంగళవారం తెలిపారు. ఈ వేడుకలకు అన్నిశాఖల జిల్లా అధికారులు హాజరుకానున్నారు.

విద్యుత్ సంస్థలపై కేసులు నమోదు చేయాలి

▸ ఏఎస్పీకి వినతి

మెదక్ అర్బన్, జనవరి 2: జిల్లాలో విద్యుత్ టవర్ల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేసిన విద్యుత్ సంస్థలపై కేసులు నమోదు చేయాలని సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అందోల్ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఏఎస్పీ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అందోల్ కృష్ణ మాట్లాడుతూ విద్యుత్ హై టెన్షన్ టవర్ల ఏర్పాటు సమయంలో రైతుల నుంచి అనుమతి తీసుకోలేదన్నారు. కనీసం సమాచారం ఇవ్వకుండా పంట భూములను నాశనం చేసి, నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేశారన్నారు. 24 గంటల విద్యుత్ పేరుతో ప్రభుత్వం మభ్యపెడుతుందన్నారు. వేలాదిమంది రైతులు కోట్లాది రూపాయల భూములను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ గైడ్‌లెన్స్ ప్రకారం లేక జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం నష్టపరిహారం చెల్లించలేదన్నారు. మోసంచేసిన కమిటీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ గొప్ప సీఎం అని కితాబివ్వడం కాదని బాధిత రైతులను కలవాలన్నారు. తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు సత్తయ్య, ఎల్లయ్య, నారాయణ, భిక్షపతి, సాయిలు, వెంకటేశం, శంకరయ్య, రాములు, టీజేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ దూడ యాదేశ్వర్, హైటెన్షన్ విద్యుత్ లైన్ల బాధిత సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వంజరులను ఎస్టీల్లో చేర్చాల్సిందే

▸ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేశం



రామాయంపేటలో మాట్లాడుతున్న వెంకటేశం

రామాయంపేట, జనవరి 2: వంజరులను ఎస్టీ జాబితాలో చేర్చాల్సిందిగా ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎదుగని వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నాళ్ల నుంచో ఈ సమస్యపై తాము పోరాటం చేస్తున్నట్లు మంగళవారం రామాయంపేట వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని వంజరుల ప్రధాన సమస్యను తీర్చాలన్నారు. అదే విధంగా తమకు సంక్షేమ పథకాల అమలులో తీవ్రనష్టం వాటిల్లుతుందన్నారు. దీంతో తమలోని పేద కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు నోచక ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఇకనైనా ఎస్టీ జాబితాలో చేర్చి న్యాయం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు నవాత్ మల్లేశం, నవాత్ రాజు ఉన్నారు.

ఉపసభాపతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు





పద్మాదేవేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్అండ్‌బీ ఎస్ఈ ధనుంజయ్, ఇరిగేషన్ ఈఈ ఏసయ్య

మెదక్ అర్బన్, జనవరి 2: నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని మినిస్ట్రర్ క్వార్టర్స్‌లో ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డికి రోడ్డు రహదారుల శాఖ ఎస్ఈ ధనుంజయ్, ఇరిగేషన్ ఈఈ ఏసయ్య కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

మెదక్ అర్బన్, జనవరి 2: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్‌చే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాముని రమేష్, హీరాలాల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రవీణ్, మురళీ, మొయిజొద్దీన్, కార్యదర్శులు బాగయ్య, శ్రీనివాస్, రాంచంద్రారెడ్డి, నజీరొద్దీన్, నాగరాజు, కిషన్ శ్యాం తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ భారతి హోళికేరి

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుంటాం



కలెక్టర్ భారతి హోళికేరికి పుష్పగుచ్ఛంతో నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా టీఎన్జీవో నేతలు

▸ జిల్లా కలెక్టర్‌భారతి హోళికేరికి టీఎన్జీవో ఉద్యోగుల హామీ

మెదక్ అర్బన్, జనవరి 2: ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో, జిల్లా అభివృద్ధికి ఉద్యోగులం తోడ్పాటునందిస్తామని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరికి హామీ ఇచ్చినట్లు టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేడి శ్యాంరావు, దొంత నరేందర్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భారతి హోళికేరికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటయ్యాక ఉద్యోగులు 2గంటలు అదనంగా పనిచేయడం జరిగిందని, అన్నియూనిట్ల ఉద్యోగులతో సమీక్షలు నిర్వహిస్తూ వారియొక్క విధులు ఎలా నిర్వర్తించాలో శాఖలవారీగా శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్‌కు వారు వివరించారు. అలాగే జేసీనగేశ్‌ను, ఇన్‌చార్జి డీఆర్‌వో రాములును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో టీఎన్జీవో కోశాధికారి సుధాకర్, బాధ్యులు రమేశ్, దుర్గయ్య, జయరాజ్, నాగరాజుగౌడ్, శివాజీ పాల్గొన్నారు.

నిరంతరం పోరాడేది ఎస్టీయూనే

▸ సంఘం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కర్రె పోచయ్య



ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట, జనవరి 2: ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటంచేసే ఏకైక ఉపాధ్యాయ సంఘంఎస్టీయూఅనిరాష్ట్రకార్యవర్గ సభ్యుడు కర్రె పోచయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం వద్ద ఎస్టీయూ క్యాలెండర్–2018 ఎంపీడీవో బాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలపై పోరాడే సంఘం తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండలశాఖ అధ్యక్షుడు సత్యానారాయణ, నాగేందరశర్మ, శివప్రసాద్, తిరుపతిరెడ్డి, గోపాల్, ఈవోపీఆర్డీ కోటిలింగం, సూపరింటెండెంట్ లక్ష్మణ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

‘నాయీబ్రాహ్మణులు అన్నిరంగాల్లో రాణించాలి’

హవేళీఘణపూర్, జనవరి 2: నాయీ బ్రాహ్మణులు అన్నిరంగాల్లో రాణించాలని నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్‌కుమార్‌నాయీ పేర్కొన్నారు. మంగళవారం మండలపరిధిలోని రాజిపేట గ్రామంలో జిల్లా నాయీ బ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నాయీ బ్రాహ్మణులందరికీ డబుల్‌బెడ్‌రూం నిర్మించి ఇవ్వాలని, క్షౌరశాలలు ఏర్పాటు చేసుకునేందుకు వ్యక్తిగత రుణాలు అందజేయాలని, నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్‌కు నిధులు మంజూరు చేయాలన్నారు. ప్రతీగ్రామంలో కమిటీహాల్ నిర్మించాలని తెలిపారు. 200 గజాల స్థలంతో పాటు రూ. 1 లక్షా 50 వేల రూపాయలు దాతల సహాయం భవనాన్ని నిర్మించాలని స్థానిక సర్పంచ్‌ను కోరారు. స్పందించిన సర్పంచ్ పంచాయతీ సహకారంతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సర్పంచ్ రేఖా నాగేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు చింత అడివయ్య, ఉపాధ్యక్షుడు భిక్షపతి, మెదక్, జోగిపేట ప్రధాన కార్యదర్శి ఈరన్న నాయీ, వివిధ గ్రామాల నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

నేడు ఉపసభాపతి పర్యటన

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 2: నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధిపనుల పురోగతిని తెలుసుకోవడానికి బుధవారం ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు పీఆర్వో జీవన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమావేశమై వార్డులలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపే దిశగా కృషిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం 12 గంటల నుంచి 3 గంటలవరకు స్థానిక ఉపసభాపతి క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో సమావేశమై జరుగుతున్న పనుల తీరు తెన్నులపై సమీక్షించనున్నారని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలలో కవలల జన్మదిన వేడుకలు

పాపన్నపేట, జనవరి 2: ప్రభుత్వ పాఠశాలలో కవలల జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఎల్లాపూర్ గ్రామానికి చెందిన అంతోళ్ల కృష్ణ, భవానిలకు ఇరువురు కవలలు. వారి మొదటి జన్మదినోత్సవం సందర్భంగా అద్విక, అద్వితల వేడుకలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జరుపుకోవాలని నిశ్చయించుకున్నారు. తమ కుమార్తెలను వెంట తీసుకెళ్లి పాఠశాలలోని 126 మంది విద్యార్థులకు నోట్‌బుక్కులు, పుస్తకాలు, పలకలను ఉచితంగా అందజేశారు.

హలో ఆంధ్రజ్యోతి

ప్రకటనలు ఇచ్చేందుకు సంప్రదించండి
9703618706
చందాదారుడిగా చేరేందుకు,
పత్రిక పంపిణీలో ఇబ్బందులపై
8121626268

మీ ప్రాంత సమస్యలను, మీరు చూసిన విశేషాలను మా విలేకరులకు చెప్పేందుకు కాల్ చేయండి. లేదా సమాచారాన్ని ఈ నంబర్లకు వాట్సప్ చేయండి

నర్సాపూర్	9542434488
నర్సాపూర్ రూరల్	9703097200
శివంపేట	9542884381
చిలప్‌చేడ్	9704742553
కొల్చారం	9640955789
కౌడిపల్లి	8309540950

రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులు: ఎమ్మెల్యే



నల్లపోచమ్మ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి, జనవరి 2: తునికి నల్లపోచమ్మ ఆలయం ప్రాంగణంలో 10లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కౌడిపల్లి మండలం తునికి నల్లపోచమ్మ పాలకవర్గం నూతనంగా రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. మొదటి విడతగా మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మరో వారం రోజులలో రూ.10లక్షల నిధులతో ఆలయం చుట్టు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తునికి ఆలయ చైర్మన్ చెల్ల మల్లేశం, ఆలయ ధర్మకర్త తాళ్ల నారాయణరెడ్డి, డైరెక్టర్లు లింగంగౌడ్, సంజీవ్, రమేశ్‌గుప్తా, కృష్ణాగౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు.

మినీ ట్యాంక్‌బండ్ పనులు

నాణ్యతాప్రమాణాలతో నిర్మించాలి

ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కౌడిపల్లి మినీ ట్యాంక్‌బండ్ పనులను అన్ని నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన కౌడిపల్లిలో నిర్మిస్తున్న మినీ ట్యాంక్‌బండ్, అలుగు, బిడ్జి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. నిర్మాణం పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నాణ్యతను గుర్తించాలన్నారు. అధికారుల నిరంతరం పర్యవేక్షణతోనే పనులు చేపట్టాలన్నారు. ఇదిలా ఉండగా మినీ ట్యాంక్‌బండ్‌ను గ్రీన్ పార్కుగా తీర్చిద్దేందుకు గార్డెన్ (పార్కు) ఏర్పాటుకు మరిన్ని నిధులు మళ్లిస్తానన్నారు. వీరి వెంట మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు శివాంజనేయులు, ఇరిగేషన్ ఏఈ నాగరాజు, నాయకులు నాయికోటి రాజు ఉన్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి ఉత్సవాలు

• **పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి**

నర్సాపూర్‌రూరల్, జనవరి 2: నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మాజీ మంత్రి సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, రాంపూర్ పీఠాధిపతి మాధవానందసరస్వతిస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. .ఆలయ కమిటీ చైర్మన్, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మాజీ మంత్రి సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌లను శాలువాలతో సన్మానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, కౌడిపల్లి ఎంపీపీ ఉపాధ్యక్షుడు సతీష్, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు పంబాల భిక్షపతి, రాకేశ్‌గౌడ్, మల్లేశ్ యాదవ్, నరేందర్‌రెడ్డి, ఉదయ్‌గౌడ్, కిరణ్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ సర్పంచ్ వెంకటరమణారావు, ఎంపీటీసీ సురారం నర్సింలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యంగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం, జితేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు ఆంజనేయులుగౌడ్, వినోద్, వేణు, శ్రీధర్, నవీన్, నరేశ్, పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మాధవానంద సరస్వతి ఆశీస్సులు తీసుకుంటున్న సునీతారెడ్డి

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీవో



జిల్లా కలెక్టర్ భారతిహోళికేరికి నర్సాపూర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రమైన మెదక్‌లోని కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు ఆర్డీవో తెలిపారు.

–నర్సాపూర్

కలెక్టర్ భారతిహోళికేరికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్డీవో వెంకటేశ్వర్లు

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

కౌడిపల్లి, జనవరి 2: కౌడిపల్లి మండలంలోని కౌడిపల్లి, రాజీపేట్, ధర్మాసాగర్ గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరామర్శించారు. మంగళవారం ఆయన కౌడిపల్లి మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన బర్ల కృష్ణ (40) కుటుంబసభ్యులను పరామర్శించి అంత్యక్రియలలో పాల్గొన్నారు. అదేవిధంగా రాజీపేట్ సర్పంచ్ ఎస్ఎస్ పాషా పితృవియోగం చెందగా, ధర్మాసాగర్‌లో ఏఎన్ఎం కుటుంబీకులను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామి ఇచ్చారు. వీరి వెంట మాజీ జడ్పీటీసీ సార రామాగౌడ్, నాయకులు శివాంజనేయులు, భుజరంపేట మల్లేశం ఉన్నారు.

అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలి

• **గ్రామసభలో గ్రామస్థుల డిమాండ్**

కొల్చారం, జనవరి 2: అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని మంగళవారం కొల్చారం మండలం పైతెరలో జరిగిన గ్రామసభలో అధికారులను, సర్పంచ్‌ను గ్రామస్థులు నిలదీశారు. పంచాయతీ పరిధిలోని పైతెర, తుక్కాపూర్, మంజీర నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా తరలిపోతుంటే అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామసభలో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి, అధికారులు నవీన్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమావేశం

చిలప్‌చెడ్, జనవరి 2: మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రతినెలా రికార్డుల పరిశీలన నిర్వహించడం జరుగుతుందని ఐసీడీఎస్ మండల పర్యవేక్షకురాలు జ్యోతి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందజేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, దుర్గ, ప్రవీణా, ప్రమీళ, లక్ష్మిరాజ్యం, జనాభాయి, శశికళ, షైనాజ్ బేగం, శ్యామల పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలి

• **ఎంపీడీవో కరుణశ్రీ**



మాట్లాడుతున్న ఎంపీడీవో కరుణశ్రీ

కౌడిపల్లి, జనవరి 2: గ్రామాభివృద్ధికి మహిళా సంఘాలు, గ్రామస్థాయి అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎంపీడీవో కరుణశ్రీ పేర్కొన్నారు. మంగళవారం కౌడిపల్లి మండలం కంచన్‌పల్లిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అందరూ సమిష్టిగా గ్రామాభివృద్ధికి కావాల్సిన పథకాలను ఒక్కొక్కటిగా గుర్తించి ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ముందుగా నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణం పనులను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా డంపింగ్ యార్డు, పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్య, గర్భిణీలు పౌష్టికాహారం పంపిణీ, మురికి కాల్వల నిర్మాణాలు, వాటికి అయ్యే నిధుల ప్రతిపాదనలను మంజూరు కోసం మండల అధికారులకు చేరవేయలన్నారు. గ్రామం సంపూర్ణ అభివృద్ధికి అన్ని వర్గాల వారు నడుం బిగించాలన్నారు. వ్యక్తిగత పారిశుధ్యం ఉంటేనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో కరుణశ్రీ సూచనలిచ్చారు. ఈ సమావేశం లో కార్యదర్శి విజయపాల్, సర్పంచ్ లక్ష్మిభాయి, సంజీవరావు, ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, సీసీ బాబు, నాయకులు పాల్గొన్నారు.

'గాలికుంటు టీకాలు వేయించాలి'

నర్సాపూర్‌రూరల్, జనవరి 2: పశువులకు గాలికుంటు టీకాలు తప్పకుండా వేయించాలని మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండలం రాంచంద్రాపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. గ్రామంలోని 678 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జేవీవో కృష్ణమూర్తి, జానయ్య, సిబ్బంది చెన్నయ్య, కీర్తన, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు

చిలప్‌చెడ్‌లో

చిలప్‌చెడ్, జనవరి 2: పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ వీరారెడ్డి తెలిపారుఈ చండూర్ గ్రామంలో 547 పశువలకు టీకాలు వేశామన్నారు.కార్యక్రమంలో పశువైద్యాధికారులు దశరథ, శంకర్, అరవిందచారి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పదవులకు గుర్తింపు తీసుకురావాలి

•తూప్రాన్ డీఎస్పీ రాంగోపాల్‌రావు



ఎస్ఐలను సన్మానిస్తున్న డీఎస్పీ

తూప్రాన్, జనవరి2: పనిచేసిన ప్రదేశంలో పదవులకు మంచి గుర్తింపు తీసుకువస్తే మనం చేసే ఉద్యోగానికి సార్థకత లభిస్తుందని తూప్రాన్ డీఎస్పీ రాంగోపాల్‌రావు పేర్కొన్నారు. మంగళవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన తూప్రాన్, వెల్దుర్తి ఎస్ఐలు కె. పరశురాం, జె. నాగచారిలను ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్పీ రాంగోపాల్‌రావు మాట్లాడుతూ పదోన్నతితో చేపట్టిన పదువులతో ప్రజలకు, పై అధికారులకు సందానకర్తలుగా పనిచేయాలని సూచించారు. ఇందులో తూప్రాన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్‌రావు, మనోహరాబాద్ ఎస్ఐ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఎస్ఐలు పరశురాం, నాగాచారిలను ఘనంగా సన్మానించారు.

అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన ఆలయం



మహాపడిపూజ చేస్తున్న అయ్యప్ప స్వాములు

వెల్దుర్తి, జనవరి 2: వెల్దుర్తి మండలంలోని బస్వాపురం గ్రామం వద్ద ప్రసిద్ధి గాంచిన మల్లన్నగుట్ట దేవాలయం మంగళవారం అయ్యప్ప స్వామి శరణుఘోషతో మార్మోగింది. వెల్దుర్తికి చెందిన అయ్యప్ప స్వామి శ్రీనివాస్‌గుప్తా ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున స్వామివారిని పూలమాలలతో అలంకరించారు. పడి ఏర్పాటు చేసి ప్రత్యేక దీపారాధన నిర్వహించారు. పురోహితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అఖండభజనలు, నృత్యాలు ఎంతో కన్నులపండవగా నిర్వహించారు. సుమారు వంద మంది స్వాములు పాల్గొనగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మల్లేశం, వెంకట్‌గౌడ్, అశోక్‌గౌడ్, రవి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, అయ్యప్ప స్వాములు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాగులపల్లి అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణంపై జీఎంఆర్ స్పందించాలి

- సర్వీసు రోడ్ల నిర్మాణం చేపట్టాలి
- ఈనెల 8లోగా తేల్చకుంటే టోల్‌ప్లాజాను అడ్డుకుంటాం
- టీఆర్ఎస్ నాయకుల అల్టిమేటం



తూప్రాన్‌లో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

తూప్రాన్, జనవరి2: 44వ జాతీయ రహదారిపై సర్వీసు రోడ్ల నిర్మాణం, నాగులపల్లి చౌరస్తాలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంపై జీఎంఆర్ సంస్థ వెంటనే స్పందించాలని టీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. టీఆర్ఎస్ జిల్లా నాయకులు బొంది రవీందర్‌గౌడ్, విజయ భాస్కరరెడ్డి, తూప్రాన్ మాజీ సర్పంచు వెంకట రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, ఈనెల 8లోగా స్పందించి నిర్మాణాలపై ప్రకటన చేయాలని పేర్కొన్నారు. జాతీయ రహదారి 44పై జీఎంఆర్ సంస్థ సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నాగులపల్లి చౌరస్తాలో భారీ ప్రమాదాలు జరుగుతుండటంతో ఎంపీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రూ. 33కోట్లతో అండరు పాస్ బ్రిడ్జి మంజూరు చేయించారని, బ్రిడ్జి నిర్మాణ పనులు ఇంత వరకు చేపట్టకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు ఆరోపించారు.

ఈ ప్రాంత ప్రజల దృష్టి లో పెట్టుకుని ఈనెల 8 లోగా స్పందించక పోతే టోల్ ప్లాజా వద్ద ఆందోళన చేపడుతామన్నారు. పూర్తి స్థాయిలో సేవలు అందించకుండా టోల్‌టాక్స్ ఎలా వసూలు చేస్తారని ప్రశ్నిస్తూ టోల్‌ప్లాజాలో టాక్స్ వసూళ్లను కట్టకుండా నివారిస్తామని వారు హెచ్చరించారు. అధికార టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ధర్నాలు చేపడుతామన్నారు. సమావేశంలో నాచారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ మామిడి వెంకటేశ్, టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సతీష్ చారి, ఉపేందర్, దేవత రమేష్‌గుప్త, బుడ్డ ఆంజి పాల్గొన్నారు.

మొక్కుబడిగా ఆరోగ్యలక్ష్మి పథకం

- గర్భిణులు రాక వృథా అవుతున్న అన్నం
- ఇతరులకు భోజనాలు



గర్భిణులకు భోజనం అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

తూప్రాన్ రూరల్, జనవరి2 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వారంలో రెండు సార్లు పోషకాహారం అందించే ఆరోగ్య లక్ష్మి పథకం తూప్రాన్‌లో మొక్కుబడిగా సాగుతోంది. గర్భిణులు రాకపోవడంతో అంగన్‌వాడీ వర్కర్లు వండుకొని తెస్తున్న అన్నం, గుడ్లు, పాలు మొదలగు పోషకాహారాలు వృథా అవుతున్నాయి. రికార్డుల్లో మాత్రం ఎక్కువ మందే తిన్నట్లు నమోదవుతోంది. ఆరోగ్య సిబ్బంది గర్భిణులకు సమాచారం అందివ్వడంలో అశ్రద్ధ వహిస్తున్నట్లు కనిపిస్తోంది. వారంలో ప్రతి సోమ, శుక్రవారాల్లో ఆసుపత్రుల్లోనే గర్భిణులకు పోషకాహారం అందివ్వాలని ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. జనవరి1వ తేదీ సోమవారం సెలవురోజు కావడంతో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది చెప్పిన ప్రకారం వివిధ సెంటర్లకు చెందిన అంగన్‌వాడీ వర్కర్లు 40మందికి సరపడా వంటకాలు చేసుకొని పీహెచ్‌సీకి తీసుకొచ్చారు. అయితే సరైన సమాచారం లేకపోవడంతో 12మంది గర్భిణులు మాత్రమే వచ్చి భోజనాలు చేశారు. మిగిలిన వంటకాలను ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు తిన్నారు. అదే సమయంలో పరిశీలనకు ఆసుపత్రికి వెళ్లిన ఎంపీపీ శ్రీనివాస్‌కు గర్భిణులు కాకుండా ఇతరులు భోజనాలు చేయడాన్ని చూసి వైద్యాధికారిని ప్రశ్నించారు. సోమవారం సెలవు రావడంతో ఇలా జరిగిందని సర్ది చెప్పారు. ఆశా వర్కర్లు మాత్రం అంగన్‌వాడీ వర్కర్లు తినమంటేనే తింటున్నామని చెప్పారు. కాగా ఎంపీపీ పనిలోపనిగా అక్కడున్న కొద్ది మంది గర్భిణులకు పేట్లు, గ్లాసులను పంచారు

ఎంపీ కృషితో నిధులు మంజూరు

- సర్వీస్ రోడ్డు నిర్మాణానికి రూ. 1 కోటి 52 లక్షలు,
- నాగులపల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ. 36 కోట్ల నిధులు
- మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి వెల్లడి

వెల్దుర్తి, జనవరి 2: ఎంపీ కొత్తప్రభాకర్ రెడ్డి కృషితో 44వ నంబరు జాతీయ రహదారిపై బ్రిడ్జీలు, సర్వీస్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తూప్రాన్ మండలం నాగులపల్లి బైపాస్ వద్ద ఎందరో వెల్దుర్తి మండల కేంద్రానికి, మాసాయిపేటకు వచ్చే వారికి రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. ఈ విషయమై ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా నాగులపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రూ. 36 కోట్ల నిధులు, వెల్దుర్తి మండలం మాసాయిపేట గ్రామ రైల్వే గేటు నుంచి సర్వీస్ రోడ్డు నిర్మాణానికి సాయిబాబ ఆలయం వరకు రూ. 1 కోటి 52 లక్షలు, నార్సింగి మండలం జప్తిశివనూర్ గ్రామంలో జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు ద్వారా బైపాస్‌ను కలిపేందుకు రూ. 3 కోట్ల 50 లక్షల నిధులు మంజూరుచేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామస్థులు, ప్రజల కోరిక మేరకు ఎంపీ స్పందించి నిధులు మంజూరుచేయడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిధులు మంజూరైనా పనుల నిర్మాణంలో జాప్యం నెలకొందన్నారు. త్వరలో పనుల నిర్మాణాలు పూర్తిగా చేపట్టాలని, ఈ నెల7వ తేదీ వరకు వారికి గడువు ఇస్తున్నామని లేకుంటే 8వ తేదీన తూప్రాన్, వెల్దుర్తి, నార్సింగి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులతో టోల్‌గేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

- రూ. 79 వేల నగదు స్వాధీనం

నార్సింగి(చేగుంట), జనవరి 2: మండల పరిధిలోని వళ్లూరు అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్టు నార్సింగి ఎస్ఐ రాజేశ్ తెలిపారు. పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు వళ్లూరు గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో దాడి చేయగా వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురిని అరెస్టు చేశామని, వారి వద్ద ఉన్న రూ. 79,050ల నగదు, 6 సెల్‌ఫోన్లు, 2 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేశ్ తెలిపారు.

బడికి ఫర్నిచర్ పంపిణీ

వెల్దుర్తి, జనవరి 2: వెల్దుర్తి మండలం దామరంచలో గల ప్రభుత్వ పాఠశాలకు ఎంఆర్ఈఎం విద్యాసంస్థల అధినేత మల్లారెడ్డి, వెల్దుర్తి ఎంపీపీ సునిత సహకారంతో ఫర్నీచర్ పంపిణీ చేశారు. పాఠశాలలో 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు 108 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, వారికి అవసరమయ్యే 25 టేబుళ్లను పంపిణీ చేశారు. ఒక్కో టేబుల్‌పైన నలుగురు లేదా ఐదుగురు చొప్పున విద్యార్థులు కూర్చునేలా బల్లలను తయారుచేయించి బహూకరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తమవంతు సహకారం అందించేలా ఉచితంగా ఈ వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

'ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అనిత మృతి'



అనితకు సంతాపం తెలుపుతున్న సిబ్బంది

తూప్రాన్, జనవరి 2: ప్రభుత్వం ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించకపోవడంతోనే కరీంనగర్ జిల్లా గంగాధర్ ఐకేపీ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ అనిత మృతిచెందినట్లు ఐకేపీ మండల, జిల్లా సమాఖ్య సిబ్బంది సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె. నీల ఆరోపించారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో సోమవారం రాత్రి మృతిచెందిన అనితకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నీల మాట్లాడుతూ ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పించకపోవడంతో ఇలాంటి దారుణం జరిగిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అనిత ఆత్మశాంతించాలని రెండు నిముషాలు మౌనం పాటించారు.



102 జననీ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్‌లో బాలింతలను ఇంటికి తీసుకెళ్తున్న సిబ్బంది

బాలింతల పాలిట జననీ

- విశిష్ట సేవలందిస్తున్న 102 జననీ అంబులెన్స్
- 25 కి. మీ. ఉచితంగా గమ్యం వరకు చేరవేత
- ఆనందం వ్యక్తం చేస్తున్న బాలింతలు
- సత్ఫలితాలిస్తున్న ప్రభుత్వ సేవలు

సిద్దిపేట కల్చరల్, జనవరి2: ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణులు డెలివరీ చేయించుకునేందుకు ప్రభుత్వం అత్యుత్తమమైన సేవలందిస్తుంది. ఆస్పత్రుల్లో ప్రసూతికి వచ్చే గర్భిణులకు కేసీఆర్ కిట్టుతో పాటు, ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుంది. అంతే కాకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ అయిన బాలింతలను డిశ్చార్జి తరువాత వారి ఇంటికి సురక్షితంగా చేర్చడానికి 102 జననీ అంబులెన్స్ ద్వారా విశిష్ట సేవలందిస్తుంది.

గర్భిణుల తాకిడి

ఈ ఏడాది జూన్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టుతో సిద్దిపేట పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రికి (ఎంసీహెచ్)లో గర్భిణుల తాకిడి పెరిగింది. కేసీఆర్ కిట్టుతో పాటు ఆసుపత్రుల్లో వైద్యులు అందిస్తున్న సేవల తీరుపై ప్రజలకు నమ్మకం కలిగించడంతో గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల వైపు మొగ్గు చూపుతున్నారు. రోజు రోజుకూ గర్భిణుల సంఖ్య కూడా పెరుగుతోంది. దీంతో మాతా శిశు ఆస్పత్రి గర్భిణులతో కిటకిటలాడుతోంది.



25 కిలోమీటర్ల పరిధిలో102 సేవలు

మాతా శిశు కేంద్రంలో ప్రసవించి డిశ్చార్జీ తర్వాత బాలింతలను సిద్దిపేట నుంచి 25 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల వరకు క్షేమంగా 102 జననీ అంబులెన్స్‌లో గమ్యానికి చేర్చుతున్నారు. గర్భిణులకు పురిటి నొప్పులు వస్తే 108 అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తీసుకురావడం, ప్రసూతి తర్వాత 102 అంబులెన్స్‌లో సురక్షితంగా చేర్చుతుండడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ సహకారంతోనే

నిరుద్యోగులైన ఎస్సీ యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో 2016లో సిద్దిపేటకు చెందిన యువకులకు అంబులెన్స్‌లను మంజూరు చేశారు. ఆ అంబులెన్స్‌ల్లో సిద్దిపేట మాతా శిశు కేంద్రానికి వచ్చిన గర్భిణులను డెలివరీ తరువాత సురక్షితంగా చేరవేసేలా బాధ్యతలు అప్పగించారు. ఒక్కో బాలింతను విడిచి పెట్టడానికి గాను అంబులెన్స్‌లో డీజిల్‌తో కలుపుకుని ప్రభుత్వం రూ. 250 చెల్లిస్తుంది.



సిద్దిపేటలోని ఎంసీహెచ్ ఆస్పత్రి



ఉపయోగకరంగా ఉంది

ప్రభుత్వం గర్భిణుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. అంతేకాకుండా ఆస్పత్రికి రావడానికి 108 వాహనం, డెలివరీ తరువాత 102 వాహనంలో ఇంటి వద్దకు చేర్చాలన్న ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం. గతంలో ప్రభుత్వ ఆస్పత్రులకు రావాలంటే భయంగా ఉండేది. నేడు ఆ పరిస్థితి లేదు.

– వనిత, బుస్సాపూర్



సౌకర్యంగా ఉంది

సిద్దిపేటలోని మాతా శిశు ఆస్పత్రిలో సౌకర్యాలు ఎంతో మెరుగ్గా ఉన్నాయి. డెలివరీ తరవాత మహిళలను అంబులెన్స్‌లో ఉచితంగా ఉచితంగా ఇంటికి ఆనందంగా ఉంది. ప్రభుత్వం ఇన్ని ఉచిత సౌకర్యాలు కల్పించడం గతంలో ఎప్పుడూ చూడలేదు.

– నవ్య, పాలమాకుల

సురక్షితంగా చేరవేస్తున్నా



గతంలో ఉపాధి లేకపోవడంతో ప్రభుత్వం ఉపాధి కల్పించాలని విన్నవించుకోవడంతో ప్రభుత్వం అంబులెన్స్ వాహనాలందించి 102 పేరుతో ఉపాధి కల్పించింది. నెలలో సుమారు 400 మందిని ఆస్పత్రిలో ఉన్న రెండు అంబులెన్స్‌ల ద్వారా వారి ఇంటికి చేరుస్తున్నాము. సిద్దిపేట నుంచి 25 కి.మీ మేరకు 102 జననీ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ ద్వారా సేవలనందిస్తున్నాను.

– మోహన్, 102 డ్రైవర్

డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పేదోడి కల సాకారం

- సొంతమవుతున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ›› ఆనందోత్సాహంలో దళితులు
- మంత్రి హరీశ్‌రావు చొరవే అంటున్న దళితులు



చిన్నకోడూరు, జనవరి2: నాడు ఒక వైపు వర్షం పడుతుంటే మరోవైపు గూన పెంకుల సందుల్లోంచి వర్షపు చినుకులు ఇంట్లో పడి ఇల్లంతా ఊరుస్తే ఆ రాత్రంతా భయం భయంగా నిద్రపోయే దుస్థితి. ఇల్లు ఊరిసే చోట గిన్నెలు పెట్టి, ఉరవని స్థలంలో పిల్లలను పడుకోబెట్టి బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీసిన రోజులవి. జోరువాన కురిస్తే ఇల్లు ఎప్పుడు కూలుతుందోనన్న భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికిన దళిత కుటుంబాల జీవన చిత్రమిది. ఇలాంటి దుస్థితి ఇక ఉండదు. ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు వీరి జీవన విధానాన్ని మార్చనున్నాయి. వారి సొంతింటి కల నెరవేరనుంది. సిద్ధమైన డబుల్ బెడ్ రూం ఇళ్లు వారికి సొంతం అవుతున్న వేళ మా ఇంటి వెలుగు మంత్రి హరీశ్‌రావు అంటూ పేద దళితులు సంబర పడుతున్నారు.

చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. గతంలో డబుల్‌బెడ్‌రూం పథకంలో ఇళ్లను తొలుతగా తమ గ్రామానికి మంజూరు చేయాలని యువకుడైన దళిత సర్పంచ్ మెట్ల శంకర్ మంత్రి హరీశ్‌రావుకు విన్నవించుకున్నారు. దీంతో హరీశ్‌రావు 35 ఇళ్లను మంజూరు చేశారు. ఇందులో మొదటగా మొత్తానికే ఇల్లు లేనివారు, కిరాయికి ఉంటున్నవారు, గుడిసెలో ఉంటున్నవారి జాబితాను తహసీల్దారు రాజిరెడ్డి పర్యవేక్షణలో రెవెన్యూ బృందం సర్వే నిర్వహించింది. వాస్తవ అర్హులైన పేదవాళ్ల జాబితా రూపొందించి డ్రా తీశారు. అందులో 35 మందిని ఎంపిక చేశారు. ఈ ఇళ్లను రాజీవ్ రహదారి పక్కన అనంతసాగర్ సరస్వతీ ఆలయం కమాన్‌కు ఎదురుగా నిర్మిస్తున్నారు.



కూలిపోయిన కస్తూరి కనకవ్వ ఇల్లు

ఇప్పటివరకు 30 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 5 చివరిదశ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఎస్సీ కాలనీలోని పేదలు బుర్ర లక్ష్మి, మెట్ల లచ్చవ్వ, కస్తూరి కనకవ్వ, నూనె యాదవ్వ డబుల్ బెడ్ రూం లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. సొంతింటి కళ నెరవేరుతున్న వారిని ఆంధ్రజ్యోతి పలకరించగా అభిప్రాయాన్ని వెల్లడించారు.



అనంతసాగర్ గ్రామంలో ఇళ్ల పనులను పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు (ఫైల్)

గూడు లేని మాకు ఇల్లు వస్తుంది

వర్షాలకు ఇల్లంతా ఊర్వడంతో సగం కూలిపోయింది. దాంతో గ్రామంలోని తోట రాములు ఇంట్లో కిరాయికి ఉంటున్నం. నాకు ముగ్గరు కూతుళ్లు, ఒక కొడుకు. ఇంకా బిడ్డల పెళ్లిళ్లు కాలేదు చదువుకుంటున్నారు. వాళ్లను సాదడమే కష్టం. ఇప్పుడు మంత్రి హరీశ్‌రావు సారు సొంతిళ్లు కట్టిస్తున్నాడు.

–కస్తూరి కనకవ్వ



కూలిపోయిన యాదవ్వ ఇల్లు

హరీశ్‌రావు సార్ వెలుగు నింపుతుండు

మా ఇళ్లు వర్షాలకు కూలిపోయింది. 10 ఏళ్లు అవుతుంది. కిరాయికి ఉంటున్నాము. నాకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు. మాకు మంత్రి హరీశ్‌రావు సార్ డబుల్‌బెడ్ రూం ఇల్లు నిర్మించి ఇస్తుండ్రు. మాకు చాలా సంతోషంగా ఉంది. మా బతుకుల్లో మంత్రి హరీశ్ రావు సార్ వెలుగు నింపుతుండు.

–నూనె యాదవ్వ

దళితుల బతుకుల్లో మార్పు



ఇదంతా మంత్రి హరీశ్‌రావు చలవే. ఇల్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తూ వారికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచింది. నా హయాంలో పూర్తి కావడం ఆనందంగా ఉంది. మరో 25 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. పేదోడి ఇంట వెలుగుల పంట పండబోతోంది. ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లను త్వరలో మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు.

– మెట్ల శంకర్, సర్పంచ్



మెట్ల లక్ష్మి ప్రస్తుత ఇల్లు

హరీశ్‌రావు సార్ పుణ్యమే

మాది రేకుల ఇల్లు. మేము జీవనం సాగించడమే చాలా కష్టం. నాకు ఇద్దరు కొడుకులు, ఒకడు ఐదో తరగతి, మరొ ఈ మధ్యే బడికెళ్తున్నాడు. నా భార్య, నేను కూలికి వెళ్తేనే కడుపు నిండుతుంది. మాకు సొంతంగా ఇల్లు కట్టుకునే స్థోమత లేదు. అలాంటి మాకు మంత్రి హరీశ్‌రావు సార్ ఇల్లు కట్టించి ఇస్తుండంటే.. అదంతా ఆ సార్ పుణ్యమే. మేము ఎన్నటికీ సార్‌ను మరువలేం.

– మెట్ల లక్ష్మి

పీహెచ్‌సీలో తలదాచుకుంటున్నాం

ఇల్లు ఎప్పుడో కూలిపోయింది. కూలీకి పోయి బతుకుతున్నం. నాకు ఇద్దరు కూతుళ్లు, ఒక్క కొడుకు. వాళ్లను పోషించడమే కష్టం. ఇల్లు ఎక్కడ కిరాయికి దొరకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో తలదాచుకుంటున్నం. అలాంటి మాకు సొంతిళ్లు వస్తుందంటే మా సంతోషం అంతా ఇంతా కాదు. అదంతా సర్కార్ మాపై చూపిన దయ. ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో మాకు ఇల్లు వస్తుంది.

–బుర్రలక్ష్మి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాత్కాలికంగా నివాసముంటున్న బుర్రలక్ష్మి

ధీశాలి సావిత్రీబాయి పూలే

- పురుషాధిక్య సమాజంపై పోరు బావుటా
- మహిళా అక్షరాస్యత, సాధికారతకు కృషి
- దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలు
- నేడు 187వ జయంతి


బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ధీర వనిత సావిత్రి బాయి పూలే. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలందించి, పూనెలో పాఠశాల స్థాపించి మహిళల సాధికారతకు కృషి చేసిన సావిత్రి బాయి 187వ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం...



అక్కన్నపేట, సిద్దిపేట రూరల్, జనవరి2: అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే చూపిన బాటలో మహిళా సాధికారత కోసం నడుం బిగించిన ధీశాలి సావిత్రి బాయి పూలే. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన సావిత్రి బాయి బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కంకణ బద్దులయ్యారు. అప్పటి పురుషాధిక్య సమాజం నుంచి ముఖ్యంగా అగ్ర వర్ణాల పెద్దల నుంచి అనేక అవమానాలు, చిత్కారాలు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ ఆ ధీర వనిత వెను తిరిగి చూడలేదు. 18 వ శతాబ్దంలో మహిళలను వంటింటి కుందేళ్లుగా భావించే రోజుల్లో వారిని అతి కష్టం మీద గడప దాటించి, బడిలో చేర్పించి అక్షరాలు నేర్పించారామే. 1948లో మహరాష్ట్రలోని పూనె పరిధిలోని బుధవార్ పేటలోని పాఠశాలలో దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చేరారు. అదే సంవత్సరం మే 15న పూనెలోనె మరో పాఠశాలను స్వయంగా ప్రారంభించారు. ఆమెవెంట సుగుణబాయ్, ఫాతిమ అనే ఉపాధ్యాయులు ఉండేవారు. మహిళలకు విద్యా బుద్దులు నేర్పడమే కాకుండా సావిత్రి బాయి సతీసహగమనం, బాల్య వివాహల్లాంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు. భర్త చనిపోయిన స్త్రీలకు శిరోముండనం చేయించడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు.

దాడులకు వెరువకుండా

సాంప్రదాయం, సాంస్కృతి పేరిట మహిళలను కట్టు బానిసలుగా చూసే పురుషాధిక్య అగ్రవర్ణ సమాజం సావిత్రి బాయి సంస్కరణలను వ్యతిరేకించింది. ఈ క్రమంలో ఆమెపై పలువురు దాడులు చేశారు. సావిత్రిబాయిపూలే వాటికి వెరవలేదు. పూలే దంపతులకు పిల్లలు లేక పోవడంతో ఓ బ్రాహ్మణ స్త్రీకి జన్మించిన అనాథ బాలుడు యశ్వంత్‌ను దత్తత తీసుకుని చదవించి డాక్టర్‌ను చేశారు. జ్యోతిరావు పూలే మరణాంతరం సావిత్రిబాయి, యశ్వంత్ కలిసి పూలే సత్యశోధక సమాజ్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారు. ప్లేగు వ్యాధితో బాధ పడుతున్న వేలాది మందికి చికిత్స అందించిన సావిత్రి బాయి అదే వ్యాధితో 1897 మార్చి 10న కన్నుమూశారు.



జ్యోతిబాపూలే

రైతు కుటుంబంలో జన్మించి ఉన్నత స్థానాలకు

సావిత్రిబాయి పూలే మహరాష్ట్రలోని సతారా జిల్లా నయాగావ్ గ్రామంలో 1831 జనవరి 3న రైతు కుటుంబంలో జన్మించింది. ఆమె కుటుంబానికి తెలంగాణలో బంధువులు కూడా ఉన్నారు. సావిత్రి బాయి 9సంత్సరాల వయస్సులో 12 ఏళ్ల జ్యోతిరావు పూలెను 1840లో వివాహం చేసుకున్నారు. ఆమె జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. ఆమె పాఠశాలను ప్రారంభించనప్పుడు తన వయస్సు 18 సంవత్సరాలు మాత్రమే. 1854లో కావ్యపూలే, 1891లో పావన కాశీ సుభోధ్ రత్నాకర్ అనే కవితా సంపుటిలను ప్రచురించారు.

పూలే చూపిన బాటలో నడవాలి



మహిళల అభ్యున్నతికి పాటు పడిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే. 18వ శతాబ్దంలో పురుషాధిక్య సమాజానికి వ్యతిరేకంగా మహిళల కోసం గలం విప్పిన ధీర వనిత. ఆమె నింపిన స్ఫూర్తితోనే మహిళల్లో అక్ష్యరాస్యతకు బీజం పడింది. ఆమె చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి పోయాయి. సావిత్రి బాయి చూపిన బాటలో మహిళలంతా ముందు సాగాలి.

– మంగ, ఎంపీపీ, హుస్నాబాద్

మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి



సావిత్రి బాయి పూలే మహిళల పాలిట ప్రత్యక్ష దైవం. పురుషాధిక్య సమాజంలో మహిళల హక్కుల కోసం ఆమె తుది శ్వాస వీడే వరకు పోరాడారు. అత్యున్నత భారతీయ మహిళల్లో ఆమె స్థానం ప్రత్యేకమైంది. మహిళలంతా ఆమెను ప్రత్యేకంగా ఆదర్శంగా తీసుకోవాలి.

– విజయలక్ష్మి, సర్పంచ్, మీర్జాపూర్



ఆమె సేవలు చిరస్మరణీయం

సావిత్రి బాయి గొప్ప సంఘ సంస్కర్త, సతీసహగమనం, బాల్య వివాహల్లాంటి సామజిక దురాచారాలపై పోరాడారు. ముఖ్యంగా మహిళల అక్షరాస్యత కోస ఏనలేని కృషి చేశారు. మహిళా లోకానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం.

- రమ్య, ఆర్ఐ, అక్కన్నపేట

ఆదర్శమూర్తి సావిత్రీబాయి

భారతదేశ చరిత్రలో మొదటి ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలే నేటి యువతులకు ఆదర్శమూర్తి. ఉపాధ్యాయురాలుగా, సంఘ సంస్కర్తగా, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఖ్యాతి గాంచిన సావిత్రిబాయి జయంతిని జ్ఞాన దినంగా ప్రభుత్వం ప్రకటించాలి.



– జూపల్లి పద్మ, ఉపాధ్యాయురాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తడకపల్లి గ్రామం



పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. మహిళల కోసం పాఠశాల ప్రారంభించిన ఘనత సావిత్రిబాయి పూలేది. నాడు ఆమె కృషి ఫలితమే ఇవాళ నేను అక్షరాస్యురాలిగా ఎదిగి ప్రభుత్వ ఉద్యోగస్తురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

– యమున, అంగన్‌వాడీటీచర్

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
a) Network b) Design
c) Data Type d) None of These

2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
a) Networks b) Modules
c) Data Slates d) None

4. **Which among the following definitions are correct:**
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. **Which one among the following is incorrect about 'class':**
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
a) Object b) Inheritance
c) Class d) None of These

7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
a) Object b) Interface
c) Package d) None of These

8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
a) Inheritance b) Object
c) Package d) None of These

9. **SRP stands for:**
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. **OCP stands for:**
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. **LSP stands for:**
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. **DIP stands for:**
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. **ISP stands for:**
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. **OOP was practiced in the:**
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. **Full form of DOS:**
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. **DOS file names are restricted to:**
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. **OLE stands for:**
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. **Which shows the name of file:**
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. **Open, Print and Save display on:**
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. **Presentations made on:**
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. **Slides prepares in:**
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. **Full form of DBMS:**
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. **RDBMS means:**
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. **Full form of WWW:**
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. **Full form of IP:**
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. **PPP stands for:**
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. **URL is:**
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. **KVM stands for:**
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. **SAN refers to:**
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. **Full form of COMPUTER is:**
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. **COBOL is:**
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. **Ctrl + A is for:**
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. **Ctrl + S is for:**
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. **SIM means:**
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. **CPU is:**
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. **Cable TV network is example of:**
a) MAN b) LAN
c) VAN d) None of These

39. **RAM stands for:**
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. **ROM stands for:**
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. **Which device connects LAN to Internet :**
a) HTML b) Bridge
c) Router d) None of These

42. **Sending an E-mail is similar to:**
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. **What do you do to start the slide show:**
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. **To print the power point presentation, press:**
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. **Shortcut key for Subscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. **Shortcut Key for Superscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. **Shortcut Key for insert hyperlink in document is:**
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. **We can detect spelling and grammar error by:**
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. **Shortcut Key for font dialog box is:**
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. **Shortcut Key for Find and Replace dialog box is:**
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
   1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసంబంధం ఉంటుంది
   2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది
